


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 302 | ది. 30-1-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## నేటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు

**● మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి 161 సేవలు ● వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి,జనవరి 29 (వార్తాప్రభ) :** వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వాల నిస్సహాయత చూసి ప్రజలు ఏమనుకోవాలి..?



**హైదరాబాద్/విజయవాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** ఏపీలో వైసీపీ, తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీల నేతలు అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని కాంగ్రెస్, టీడీపీలు ఆరోపిస్తున్నాయి. ఏపీలో పలువురు వైసీపీ నేతలపై కేసులు నమోదు చేసినప్పటికీ వారందరూ ఇలా లోపలకు వెళ్ళి అలా బయటకు వచ్చేస్తున్నారు. దీంతో ఇదో మొక్కుబడి కార్యక్రమంగా మారిపోయింది. తెలంగాణ ప్రభుత్వం కూడా కేసులు నమోదు చేయిస్తోంది. కానీ సిఎం రేవంత్ రెడ్డి తొందరపడటం లేదు. రెండు కమీషన్లు వేసి కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ ప్రాజెక్టులలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా 1 రేసింగ్ వ్యవహారం కేసుల విచారణ కూడా జరుగుతోంది. ఈ నాలుగు కేసులలో ప్రధాన సూత్రధారులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఉండటం గమనిస్తే వారిని బందించేందుకు రేవంత్ రెడ్డి పకడ్బందీగా వల సిద్దం చేస్తున్నారని అర్దమవుతుంది. ఎఫ్-1 రేసింగ్ కేసులో ఏ-1 నిందితుడుగా ఉన్న కేటీఆర్‌పై ఏసీబీ, ఈడీలు వేర్వేరుగా కేసులు నమోదు చేసి ప్రశ్నించాయి కూడా. ఈ కేసులో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేమని చెప్పేసింది. కనుక ఏ క్షణంలోనైనా కేటీఆర్‌ని అరెస్ట్ చేయవచ్చని వార్తలు వచ్చాయి. రేవంత్ రెడ్డి, మంత్రులు కూడా కేటీఆర్ అరెస్ట్ తధ్యం అని పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. అత్యంత తీవ్రమైన నేరంగా పరిగణించబడే 'ఫోన్ ట్యాపింగ్' కేసు కూడా మెల్లగా ఆటకెక్కిపోయినట్లే కనిపిస్తోంది. కనుక కాళేశ్వరం, విద్యుత్ ప్రాజెక్టులపై రెండు కమీషన్లు నివేదికలు ఇస్తే, వాటిని కూడా రేవంత్ రెడ్డి భద్రంగా లాకర్‌లో పెట్టేసినా ఆశ్చర్యం లేదు. అన్ని సాక్ష్యాధారాలు చేతిలో ఉన్నా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు టచ్ చేయలేకపోతోంది? టచ్ చేస్తే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి సానుభూతి ఓట్లు పడతాయనా? కాంగ్రెస్ అధిష్టానం లేదా ప్రధాని మోడీ అనుమతించకపోవడం వలననా?లేదా ఈ కేసులతో వారిని అరెస్ట్ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ రాజకీయ మైలేజ్ లభించాలనా?అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఇంత దూరం వెళ్ళగలిగింది. కానీ ఏపీలో కూటమి ప్రభుత్వం వైసీపీ నేతల విషయం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయిందనే చెప్పాలి. తిరుమల కల్తీ నెయ్యి కేసు, మాధనపల్లి ఫైల్స్ దగ్ధం కేసు, పేర్ని నాని గోదాములలో రేషన్ బియ్యం మాయం కేసు, కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా కేసుల గురించి ఇప్పుడు కూటమిలో ఏ ఒక్కరూ మాట్లాడటం లేదు. బహుశః అవన్నీ ఆటకెక్కిపోయి ఉండొచ్చు. అందుకే వైసీపీ నేతలు, వారి సోషల్ మీడియా మళ్ళీ ఇంతగా రెచ్చిపోతూ సిఎం చంద్రబాబు నాయుడుని ఉద్దేశయించి ఇంత అవహేళనగా మాట్లాడగలుగుతున్నారు. తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై చర్యలు తీసుకోవడానికి రేవంత్ రెడ్డి ఏ కారణాల చేత వెనకాడుతున్నారో, ఏపీలో కూడా ఇంచుమించు అవే కారణాల వల్ల కూటమి ప్రభుత్వం జగన్, వైసీపీ నేతల జోలికి వెళ్ళడం లేదనుకోవచ్చు. చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఏ కారణాల చేత అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షిస్తున్నప్పటికీ, అది వారి రాజకీయ బాలహీనతగానే కనిపిస్తోంది. వైసీపీ, బిఆర్ఎస్ నేతలను ఎవరూ టచ్ చేయలేరని ప్రభుత్వాలే అంగీకరిస్తున్నట్లుంది. సామాన్యులపై చర్యలు తీసుకోవడానికి, వారిపై ప్రతాపం చూపడానికి క్షణం ఆలస్యం చేయని ప్రభుత్వాలు, ఇటువంటి రాజకీయ ప్రతిబంధకాల కారణంగా అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోలేపోతున్నాయి. వాటి నిసహాయతని చూసి సామాన్య ప్రజలకు అసంతృప్తి, అసహనం కలగదా?

## ఏపీ శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

**● 30 సంవత్సరాల తర్వాత రాష్ట్రానికి బహుమతి ● రిపబ్లిక్‌డే పెరేడ్‌లో యావత్ దేశాన్ని ఆకట్టుకున్న శకటం ● ఏటికొప్పాక బొమ్మల రాజసానికి నెటిజన్ల ఫిదా ● జ్యూరీ అవార్డు ప్రకటించిన కేంద్రం ● అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జనవరి 29 (వార్తాప్రభ) :** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళా ప్రాముఖ్యత చాటుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమలలో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగుడులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, చివర కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిభింభించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ "బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్ర ప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకృతి రంగులు" అంటూ సాగే గీతంతో ప్రజలందరి హృదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మధ్యమ సాధనల్లో తమ డీపీలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు. ఓటింగ్‌లో కూడా



పెద్ద ఎత్తున ఏటికొప్పాక శకటానికి మదత్తు పలికారు.

**30 సంవత్సరాల తర్వాత తొలిసారి జూరీ అవార్డు..** దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాలలో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ జూరీ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ తృతీయ బహుమతి ప్రకటించింది.

**సీఎం, డిప్యూటీ సీఎం ప్రశంసలు..** ఏటికొప్పా శకటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎంలు ఇద్దరూ తమ సామాజిక మధ్యమల వేదికగా ఈ శకటాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. దశాబ్దాల తర్వాత రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యాకషఅమౌతున్నాయి. ఏటి కొప్పాక బొమ్మలకు జియో ట్యాగింగ్ చేసి, ఈ బొమ్మలను అంతర్జాతీయంగా కూడా ప్రసిద్దిని పొందేలా రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

## కుంభమేళా తొక్కిసలాట బాధాకరం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి, జనవరి 29 (వార్తాప్రభ) :** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈరోజు తెల్లవారుజామున తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 20 మంది వరకు యాత్రికులు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ తొక్కిలాట ఘటనపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని, 20 మంది చనిపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ఇదొక దురదృష్టకర ఘటన అని పవన్ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లిన వారు అధికారుల సూచనలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొక్కిసలాటలో చనిపోయిన మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చేతులెత్తేసిన చంద్రబాబు.. పవన్ నోరెత్తరా..?




**అమరావతి,జనవరి 29 (వార్తాప్రభ) :** సూపర్ సిక్స్‌కు మంగళం పాడేసింది కూటమి సర్కార్ అనేది నిన్న చంద్రబాబు వ్యాఖ్యలను చూస్తే ఎవరికైనా అర్ధమవుతుంది. సూపర్ సిక్స్ అమలుకు సంబంధించి ప్రస్తుతం అమలు చేయలేం, సంపద సృష్టించిన తర్వాతనే అమలు చేస్తామని చంద్రబాబు నేరుగా చెప్పకున్నా.. ఆయన మాటలను బట్టి చూస్తే ఇట్లే అర్ధమవుతుంది. చంద్రబాబు మాటలు విన్న తర్వాత సూపర్ సిక్స్ హామీలపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆశలు వదులేసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. సూపర్ సిక్స్ కొత్త హామీలు అమలు చేయకపోయినప్పటికీ అల్‌రెడ్డీ ఎగ్జిస్టింగ్ హామీలను కంటిన్యూ చేయకపోతే ఎట్లా అంటూ కూటమిలో కూడా ఓ చర్చ వింటున్నాం. టీడీపీ ఎమ్మెల్యేలు కూడా మదనపడిపోతున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అమ్మ ఒడి, ఫ్రీ బస్, సూపర్ సిక్స్ హామీలు, అన్నదాత సుఖీభవ ఇచ్చాం. ఇప్పుడు ఇవన్నీ లేవు అంటే రేపటి నుంచి ప్రజలకు ఎలా మొహం చూపించగలం పార్టీ నాయకత్వాన్ని అడుగుతున్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖు వెళ్లి పెన్షన్ ఇవ్వాలని మాకే చెప్తున్నారు.. మేం ప్రజల దగ్గరికి వెళ్లినప్పుడు జనాలు ప్రశ్నిస్తే ఎలా ఫేస్ చేయాలని అడుగుతున్నారు. సూపర్ సిక్స్ హామీలపై జనాల్లో ఆశలు తుంచేయాలని పార్టీ నాయకత్వం చూసిందా అనే ప్రశ్న మొదలైంది.

## రాష్ట్రానికి గత 7 నెలల్లో 6.3 లక్షల కోట్ల పెట్టుబడులు - మంత్రి పార్ధసారధి వెల్లడి

**అమరావతి,జనవరి 29 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేయగా సియం చంద్రబాబు నేత్వంలోని కూటమి ప్రభుత్వం మరలా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పెద్దఎత్తున కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారధి వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడూ రాష్ట్రాభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకు వెళ్ళేందుకు గత ఏడు నెలల్లో రాష్ట్రానికి 6.33 లక్షల కోట్ల రూ.ల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగిందని తద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖలో టిసిఎస్,ఎన్ టి పి సి,ఆర్సిలర్ మిట్టల్ ఎన్ హెచ్ పి సి రిలయన్స్ వంటి కంపెనీలు భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నాయని చెప్పారు.గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను తెల్సుకోకుండా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిపై నీతిఆయోగ్ ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి ప్రజెంటేషన్ ఇస్తే దానిపై విమర్శలు చేయడం సరికాదని ఖండించారు.ఒక వ్యక్తి మూర?త్వ పాలనతో ఏరాష్ట్రమైనా దేశమైనా ఏవిధంగా నష్టపోతుందనేకు గత ప్రభుత్వ పాలనే నిదర్శనమని పేర్కొన్నారు. అంతేగాక రాష్ట్రానికి ఆదాయాన్న పెంపొందించాల్సిన వారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేసి సుమారు 10 లక్షల కోట్ల రూ.ల అప్పుల ఊబిలోకి నెట్టేసారని మంత్రి పార్ధసారధి అన్నారు. గత ప్రభుత్వం విద్యార్ధుల ఫీజు రీఇంబర్సుమెంట్ కు సంబంధించి రూ.2800 కోట్లు, అంగన్ వాడీల్లో చిన్న పిల్లలకు అందించే చిక్కీలు,గ్రుడ్లుకు సంబంధించి రూ.1700 కోట్లు, ఉద్యోగులకు సంబంధించి రూ.20వేల కోట్లు బకాయిలు చెల్లించలేదని వివరించారు.అదే విధంగా గృహ నిర్మాణానికి సంబంధించి రూ.7వేల 800 కోట్లు,ఉపాధి హామి పథకానికి రూ.2100 కోట్లు బకాయిలు పెట్టివెళ్ళిందన్నారు.అంతేగాక ఆరోగ్యశ్రీకి సంబంధించి కూడా పెద్దఎత్తున బకాయిలు చెల్లించలేదని తెలిపారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా సకాలంలో సొమ్ము చెల్లించ లేదని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయ రంగం మొత్తం కుదేలైందని,గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులన్నిటీ ఎక్కడికక్కడే నిలిపే వేయడం జరిగిందని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు జీవనాడైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు రూ.15వేల కోట్లను కేంద్రం నుండి మంజూరు చేయించుకో గలిగామని తెలిపారు. అమరావతి రాజధాని పనులన్నిటనీ గత ప్రభుత్వం పూర్తిగా ప్రక్కన పెట్టి పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేగాక మూడు రాజధానుల పేరిటి నాటకమాడుతూ అసులు రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసిందని మంత్రి పార్ధసారధి పేర్కొన్నారు.కాని ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చిన 7 మాసాల్లోనే ప్రపంచ బ్యాంకు,హడ్కో,జైకా తదితర సంస్థల ద్వారా 31వేల కోట్ల రూ.లను సాధించుకోగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో పెద్ద హామీ అయినా దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం జరుగుతోందని దానివల్ల 90 లక్షల మందికి లబ్ధి చేకూరుతోందని మంత్రి తెలిపారు.గడిచిన ఏడు నెలల్లో 7 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించిన దార్శనికుడు చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు పూర్తి కాని, మరమ్మత్తులు చేయలేని గ్రామ,పట్టణ, రాష్ట్ర రహదారులను పూర్తి చేసి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని చెప్పారు. ఓ వైపు అప్పుల కుప్ప, మరో వైపు గత ప్రభుత్వ బకాయిల తట్ట దర్శనమిస్తున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననను పొందుతోంది ఈ ప్రభుతమన్నారు.1000 పెన్షన్‌ను పెంచడానికే జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టింది కానీ సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజునే రూ.3 వేలు ఉన్న సామాజిక పెన్షన్‌ను రూ.4 వేలు చేశారన్నారు.ఇచ్చిన హామీ మేరకే ప్రతీ నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు..ప్రతీ ఏటా మెగా డీఎస్సీ ప్రకటిస్తానని హామీ ఇచ్చి ఒక్క ఏటా కూడా డీఎస్సీని పూర్తి చేయకుండా హామీని గాలికి వదిలేశారని కానీ సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజునే డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీ ఫైలుపై సంతకం చేశారని గుర్తు చేశారు.పేదవానికి అన్నం పెట్టే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేస్తే ఈప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని పునరుద్దరించడం జరిగిందని మంత్రి పార్ధసారధి చెప్పారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రవేటీకరించకుండా నివారించేందుకు గత ప్రభుత్వం కనీస ప్రయత్నాలు చేయలేదని కాని కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రవేటీకరణ కాకుండా అనేక ప్రయత్నాలు చేయడం జరిగిందని అంతేగాక దానికి రివైవల్ ప్యాకేజి కింద కేంద్రం నుండి 11వేల 500 కోట్ల రూ.లను సాధించుకోగలిగామని అన్నారు.అంతేగాక విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే శంఖుస్థాపన జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా,ప్రతి ఇంటిలో ఒక ఎంటర్ప్రెన్యూర్ ను తీర్చిదిద్దే లక్ష్యంగా ఈకూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు.




## ఘనంగా భారతీయ పత్రికా దినోత్సవం

**● సీనియర్ పాత్రికేయులకు సత్కారం**



**ఇబ్రహీంపట్నం,జనవరి 29 (వార్తాప్రభ) :** మండల పరిషత్ కార్యాలయంలో భారతీయ వార్తా పత్రికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్షర యోధుడు, ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు చిత్రపటం వద్ద పుష్పములు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుతో పాటు చైతన్యవంతం చేయడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్న జర్నలిస్టులను గౌరవించుకోవడం తమ బాధ్యత అన్నారు. ఎంపీడీవో సునీత శర్మ మాట్లాడుతూ సమాజానికి దిక్సూచిలు జర్నలిస్టులన్నారు. అనంతరం కేకు కట్ చేశారు. సీనియర్ పాత్రికేయులు పి.గిరికుమార్ (ఈనాడు), ఎం.నాగేశ్వరరావు (ఉదయతార), బి.డేవిడ్ రాజ్ (ఆంధ్రప్రభ), వి.రామారావు (ఆంధ్రజ్యోతి)లను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేతనకొండ, జూపూడి, చిలుకూరు సర్పంచ్ నళిని ఆశాలత, దేవమాత, సురేష్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# కలంకారీ క్లస్టర్ ఏర్పాటును వేగవంతం చేయండి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



పెడన,జనవరి 29 (వార్తాప్రభ) : పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో రెవెన్యూ, పరిశ్రమలు, చేనేత, పెడన మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ లో భాగంగా పెడనలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు రెవెన్యూ, టూరిజం, చేనేత జౌళి, మున్సిపల్ అధీనంలో ఉండి గుర్తించిన స్థలాలు ఎంఎస్ఎంఈ కి బదిలీకి చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పెడనలో కలంకారీ క్లస్టర్ పనులు వేగంగా జరిగేలా చూడాలని, తద్వారా కార్మికుల ఉపాధికి కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో 15 వేల మంది పైగా కలంకారీ పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ క్లస్టర్ ద్వారా కలంకారీని ఆధునికరించి డిజైన్ డెవలప్మెంట్, బ్లాక్ మేకింగ్, కలంకారిలో వాడే రా మెటీరియల్ బ్యాంక్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం ద్వారా తక్కువ ధరలకే రా మెటీరియల్ దొరకటానికి వీలవుతుందన్నారు. తద్వారా కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ బళ్ళ ప్రసాద్ కార్యదర్శి జంపాల శ్రీను సమావేశంలో పాల్గొన్నారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందర్ ఆర్ డి ఓ కే. స్వాతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం. ఆర్ వెంకట్రావు, పెడన మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు, పెడన తాసిల్దార్ అనిల్ జిల్లా టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● గుంటుపల్లిలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





ఇబ్రహీంపట్నం (గుంటుపల్లి)జనవరి 29 (వార్తాప్రభ) : పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలోని గ్రామీణ పశు వైద్యశాల ప్రాంగణంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పశు వైద్య శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డా. ఎం. హనుమంతరావు,ఉప సంచాలకులు జి. మోజెష్ వెస్లీ నందిగామ డివిజన్,ఉప సంచాలకులు జి. రమేష్ విజయవాడ డివిజన్,గుంటుపల్లి గ్రామ సర్పంచ్ భూక్యా కవిత,టీడీపీ గ్రామ పార్టీ ప్రసిడెంట్ తిరుమలరావు లతో కలిసి పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందులు పంపిణీ, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్య శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డా.ఎం.హనుమంతరావు మాట్లాడుతూ అన్ని రకాల పశువులు,గొర్రెలు,మేకలకు కోళ్ల వైద్య సేవలు అందించడం జరుగు తుందని తెలిపారు. ఆవులు, గేదెల వంటి పెద్ద పశువులతో పాటు లేగ దూడలు, గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందుల పంపిణీ, చేయడం, గర్భాశయ వ్యాధులకు చికిత్స అందించడం, ఎదలో ఉన్న ఆవులు,గేదెలకు కృత్రిమ గర్భధారణ, గొర్రెలు,మేకలకు బొబ్బ నివారణ టీకాలు వేస్తున్నట్లు వెల్లడించారు. పాడి రైతులకు సాధారణ పశు యాజమాన్య పద్ధతులు, సూడి గేదెల ఆరోగ్య పరిరక్షణ,తీసుకోవలసిన జాగ్రత్తలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలవు తున్న గోకులం షెడ్లు నిర్మాణం, గడ్డి పెంపకం,కావలసిన అర్హతలు,పీకే సిసి కార్డులకై దరఖాస్తులు స్వీకరణ అలాగే లింక నిర్ధారణ,వీర్యము ద్వారా పెయ్యి దూడలు పొందే విధానం, సంచార పశు వైద్య సేవలు,పాడి రైతులకు సంపూర్ణ మిశ్రమ దాన పంపిణీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వీటితోపాటు ప్రత్యేక కార్యక్రమముగా ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఒ) ఏర్పాటు గురించి నాబార్డ్ సంస్థ ప్రతినిధులు పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశుపోషకులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సహాయ సంచాలకులు కె వి ఎల్ ఎన్ స్వామి, ఇబ్రహీంపట్నం మండలం సహాయ సంచాలకులు కె. రాధాకృష్ణమూర్తి, నందిగామ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, కొండపల్లి పశువైద్య అధికారి స్వాతి అయ్యప్ప, గుంటుపల్లి ఎల్ ఎస్ ఏ కె. పూర్ణిమ, మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

# మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు

● జై జవాన్.. జై కిసాన్ అవార్డులు..




కాకినాడ,జనవరి 29 (వార్తాప్రభ) : 76వ రిపబ్లిక్ డే మహోత్సవాల సందర్భంగా మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో త్యాగరాయ గానసభలో అనేక రంగాలలో ప్రముఖ వ్యక్తులకు, వివిధ ప్రతిష్టాత్మకమైన అవార్డులు విశిష్టమైన వ్యక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, తదుపరి నృత్య, భరతనాట్య ప్రదర్శనలు, కళా రంగ కార్యక్రమాలు "నభూతో నభవిష్యతి" అన్నట్లుగా శ్రీ త్యాగ రాయ గాన సభలో అత్యద్భుతంగా జరిగాయి. జై జవాన్... జై కిసాన్ అన్ననినాద స్ఫూర్తిమంత్రంతో అనేకమంది మాజీ సైనికులకు,ఉత్తమ రైతులకు, సామాజికసేవా సంస్థలకు,నిస్వార్థమైన మనసుగల సంఘ సేవకులకు... 100 మందికి పైగా పలు గుర్తింపు అవార్డులు ఆహ్లాదకరమైన సాయంత్రం వేళలో ఆనందంగా అందజేశారు. ఈ అవార్డులు మనం ఫౌండేషన్ చైర్మన్,అడ్వకేట్, డాక్టర్ కె.చక్రవర్తి,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య,మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ ఎమ్మెల్సీ ఎం. కోటిరెడ్డి సెంట్రల్ పోలీసు ఆర్గనైజేషన్ ఏసీపీ. యలమంచిలి వెంకటరమణ, కాకినాడ డిప్యూటీ కలెక్టర్ ఎన్.వి.వి. సత్యనారాయణ,మిషన్ మోడీ రాష్ట్రీయ సంఘ నేషనల్ జనరల్ సెక్రెటరీ, హ్యూమన్ రైట్స్ గ్లోబల్ చైర్మన్ లయన్ బాబు మిరియం,అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన సాయిపథ్ ఇన్ఫోటెక్ ఎల్ సి సి డాక్టర్ ఏ.అలేఖ్య, తెలుగు సినీ ప్రముఖులు వంశీ రామరాజు,సినీ ప్రొడ్యూసర్ ఎం. ఆర్.చౌదరి,దైవజ్ఞశర్మ, డాక్టర్ మూసా అలీఖాన్, ముఖ్య అతిథి, హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా ఉమెన్ పోర్ట్స్ చైర్ పర్సన్ అనురాధ, ప్రఖ్యాతి చెందిన గాయని అర్చన,డాక్టర్. సిహెచ్. త్రినాధరావు, రమేష్ కుమార్, హైకోర్టు న్యాయవాది అయ్యప్ప, డాక్టర్ బి.సువర్ణవేణి, డాక్టర్ ఎం.వెంకట రమణ తదితర ప్రముఖులు వారిచేతుల మీదుగా శాలువాలతో, జాతీయ చిహ్నామకుటం, జ్ఞాపికలతో, గజమాలలతో విజేతలకు అవార్డులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రముఖులు అడ్వకేట్,డాక్టర్ కె. చక్రవర్తి మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా చేస్తున్న నిస్వార్థ సామాజిక సేవలను అనేక విధాలుగా ప్రశంసించారు. వారికి ప్రభుత్వం,సమాజం ఇతోధికంగా సహాయ సహకారాలు అందించాలని అనేకమంది ఆకాంక్షించారు. మధ్యతరగతి కుటుంబంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రత్యక్షంగా అనేక కష్టాలను ఎదుర్కొన్న విద్యావంతుడు, న్యాయవాది అయిన చక్రవర్తి సామాజిక చైతన్య స్ఫూర్తితో మనం ఫౌండేషన్ సంస్థను స్థాపించి నిర్విఘ్నంగా.. సమాజహితం కొరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా గొప్ప విషయమన్నారు. ఎందరో దివ్యాంగులకు, అభాగ్యులకు తోడునీడుగా నిలిచిన చక్రవర్తిని అనేకమంది సభాముఖంగా అభినందించారు. ప్రభుత్వం కూడా ఈయన సేవలను గుర్తించి ప్రభుత్వ కార్యక్రమాలలో ఉన్నత విద్యావంతుడైన చక్రవర్తికి తగు ప్రాధాన్యం కల్పించాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన

● అవగాహనతోనే ప్రమాదాలకు,నేరాలకు దూరం - కాకినాడ ఎస్పీ బిందు మాధవ్







కాకినాడ,జనవరి 29 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో కళాశాల డిఎఫ్ ఏపీ ఆధ్వర్యంలో కాకినాడ పోలీసు శాఖ వారిచే సైబర్ సెక్యూరిటీ మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. కాకినాడ జిల్లా పోలీసు వారిచే ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల వ్యతిరేకత,రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమనిబంధనలను అనుసరించి వాహనాన్ని నడపాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మనం చేసే పొరపాటు వలన మన కుటుంబంతోపాటు, ఇతరులు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. హెల్మెట్ ఆవశ్యకత,రేష్ డ్రైవింగ్ వల్ల జరుగుతున్న అనర్థాలను వివరించారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రభుత్వ సూచనలను పాటించాలని అన్నారు. మోసగాళ్ల వలలో చిక్కుకోకూడదని కొన్ని సంఘటనలను,సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలను ఉదాహరణలతో వివరించారు. " డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ యువతకు పిలుపునిచ్చారు. సివిల్ సర్వీసెస్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు సూచనలు ఇస్తూ,వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు 112 నెంబర్ కు ఫోన్ చేయవలెనని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ మాట్లాడుతూ విద్యార్థి యువత సోషల్ మీడియా యాప్ లతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోస గాళ్ల వలలో పడొద్దని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కళాశాలలో డీఎఫ్ ఏపీ, ఎన్ఎస్ఎస్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకొని, జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. తదుపరి అతిథులను డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి అవగాహన కల్పించిన ఎస్పీ బిందు మాధవ్ కు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్స్ మజ్జి అప్పలనాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, డి.రామారావు , పోలీస్ సిబ్బంది,ఆదిత్య విద్యా సంస్థల ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి సిహెచ్. వెంకటరెడ్డి, డీఎఫ్ ఏపీ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,ఐ గౌరీ ప్రియ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి అభినందనల వెల్లువ



విస్సన్నపేట,జనవరి 29 (వార్తాప్రభ) : రాష్ట్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకున్నందుకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, పట్టణ అధ్యక్షులు అను మోలు శివ బాజీ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కేవీ నాగేశ్వరరావు ఎన్ ఎన్ వి గిరిధర్ కుక్కడపు శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు నడిపల్లి వెంకట కిషోర్ కూడా ప్రత్యేక అభినందనలు ముఖ్యమంత్రి తో పాటు ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఐటీ మినిస్టర్ నారా లోకేష్ బాబు లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విసన్నపేట పట్టణ అధ్యక్షులు శివ బాజీ మాట్లాడుతూ ఇది ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని మీడియా సమావేశంలో చెప్పారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ వారి సౌజన్యంతో ప్రాజెక్ట్ ఓఏఎస్ఐఎస్ - కార్బన్ క్రెడిట్ ప్రోగ్రాం





హనుమాన్ జంక్షన్, జనవరి 29 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని కాకని కళ్యాణ మండపం నందు అరుకా క్యాపిటల్ కంపెనీ సింగపూర్ మరియు సిస్టమ్ బయో కంపెనీ పూనే వారి సంయుక్తంగా కృష్ణా మిల్క్ యూనియన్ వారి సౌజన్యంతో ప్రాజెక్ట్ ఓఏఎస్ఐఎస్ - కార్బన్ క్రెడిట్ ప్రోగ్రాం ద్వారా కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బయో గ్యాస్ సిస్టం ను ఏర్పాటు చేయుటకు గాను, పాడి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుకా క్యాపిటల్ కంపెనీ మరియు సిస్టమ్ బయో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బయో గ్యాస్ సిస్టం ద్వారా పశువుల వ్యర్థములతో రోజుకు 40 కేజీల పేడ, 80 లిటర్లు నీరు కలిపి బైయో గ్యాస్ ను ఉత్పత్తి చేసి రోజుకు నాలుగు గంటల పాటు గ్యాస్ ను వినియోగించవచ్చు అని తెలిపారు. దీని పూర్తి ధర 50,000/- రూపాయలు ఖాగా కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు గాను సబ్సిడీపై 7,000/- రూపాయలకు గాను అందుబాటులో కి వచ్చే విధంగా ఏర్పాటు చేసినారు . దీని వినియోగము వలన మనకి రెండు గ్యాస్ సిలిండర్లుకు అయ్యే ఖర్చు మిగలగా బయోగ్యాస్ వారి కార్బన్ క్రెడిట్ పాయింట్లు ద్వార రెండు క్యూబిక్ యూనిట్లకు 100 రూపాయలు తిరిగి రైతులకు చెల్లించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మన సామజిక బాధ్యత గా పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పాడి రైతులు తమ వద్ద ఉన్న పశువుల వ్యర్థములతో (పేడ) స్వయం గా బయో గ్యాస్ ఉత్పత్తి చేసుకొని వినియోగించటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఏజీఎం చల్లా అన్వేష్ కుమార్, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, సిస్టమ్ బయో కంపెనీ ప్రతినిధులు, అరుకా క్యాపిటల్ కంపెనీ ప్రతినిధులు, వివిధ సంఘ అధ్యక్షులు, పాడి రైతులు, యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకు గిట్టుబాటు ధర కల్పించి రేషన్ విధానాన్ని రద్దు చేయాలని వినతి



కాకినాడ,జనవరి 29 (వార్తాప్రభ) : పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, విశాఖ డైరీని అభివృద్ధి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రాల అప్పారావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి చంద్రావులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి జిల్లా పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డైరీ లో పాలు పోస్తున్న పాల రైతులకు ఆవు పాలకు లీటరుకు రెండున్నర నుండి మూడు, నాలుగు రూపాయలు తగ్గించడం దారుణమన్నారు. పాలకు రేషన్ విధానం ప్రవేశపెట్టడం అంటే రైతు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్లు తీసుకోకుండా తిరిగి వెనక్కి ఇచ్చే విధానం వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అందువల్ల రేషన్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే రేషన్ విధానాన్ని రద్దు చేసి రైతులు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్ల పాలను తీసుకోవాలని, పశువులను కొనుగోలు చేయాలంటే లక్షలలో ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. అదే విధంగా పశువులకు దాణ తదితర ఆహారాన్ని సమకూర్చాలని ఇది చాలా ఖర్చుతో కూడుకొని ఉండటం వల్ల పాలకు గిట్టుబాటు ధర కల్పించి పాల రైతులను ఆదుకోవాలని అప్పారావు, నాగేశ్వరరావు, చంద్రావులు ప్రభుత్వాన్ని జేసీకి విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణ అగ్రహారంలో భజన కళాకారులకు ఆత్మీయ సన్మానం



పెడన,జనవరి 29 (వార్తాప్రభ) : పెడన మండలం నడుపూరు బ్రాహ్మణ అగ్రహారం గ్రామంలో భజన కళాకారులకు ఆత్మీయ సన్మానం జరిగింది. గ్రామంలోని శ్రీ యేలేశ్వరి అమ్మవారి కళాపీఠం ఆధ్వర్యంలో దసిక రమేష్ అన్నపూర్ణ దంపతుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. నంది అవార్డు గ్రహీతలు హార్మోనిస్టు కొమరవోలు శివరామ శర్మ ముత్యాల వెంకటస్వామి బడుగు నాగేశ్వరరావు లంలోని దావూజి పాలెం గ్రామానికి చెందిన శ్రీ అమలేశ్వరి భక్త సమాజానికి చెందిన కళాకారులు కాగిత శాంతకుమారి కొమ్ము ధనలక్ష్మి కోసూరి సుధా నారగని దేవి తదితరులను శాలువాలు పుష్పగుచ్ఛాలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ బెల్లంకొండ ఏడుకొండలు డాక్టర్ ప్రతాప్ పరసా రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మాఘమాస రథసప్తమి, శాంతి కల్యాణ మహోత్సవములు..



ఆగిరిపల్లి,జనవరి 29 (వార్తాప్రభ) : ఈ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్ల మాఘమాస రథసప్తమి, శాంతి కళ్యాణ మహోత్సవములు ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవములు జరుగునని ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ నెల 30వ తేదీ గురువారం నిత్యకళ్యాణోత్సవంతో శ్రీ శోభనాచల వేగ్ర లక్ష్మీ నరసింహ స్వామివారు చంద్రప్రభ వాహనోత్సవంతో ప్రారంభ మై హనుమంత వాహనోత్సవము, అశ్వ వాహనోత్సవము, గజ వాహనోత్సవము, పెద్ద శేష వాహనోత్సవం, గరుడోత్సవం, చిన్న శేష వాహనోత్సవము, చిన్న గరుడ వాహనోత్సవము లతో నిత్య కల్యాణోత్సవంతో భక్తులకు దర్శనమిచ్చును, శ్రీ శోభనాచల వేగ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు, గుడిపూడి రామ అనంత కృష్ణ, వేదాంత లీలా మనోహర వరప్రసాద్ స్వామివారికి విశేష అర్చనలు, శాంతి మహోత్సవములు, పూజా కార్యక్రమంలో నిర్వహించెదరు, కాగా ప్రతిరోజు స్వామివారు గ్రామ ప్రధాన వీధులలో విశేష అలంకారం లతో విద్యుత్ కాంతులతో భక్తులకు దర్శనం ఇచ్చును. 04.02.2025వ తేదీ గురువారం రథసప్తమి సందర్భంగా దేవస్థానం నందు సుమారుగా 50 వేల మందికి అన్నసంతర్పణ కార్యక్రమం జరుగును, 05.02.2025 వ తేదీ శ్రీవారి దివ్య రథోత్సవము ఆగిరిపల్లి ప్రధాన వీధులలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించెదరు, స్వామివారి ఈ రథోత్స కార్యక్రమం లో వేలాది మంది భక్తులు పాల్గొంటారు.

# పరామర్శించిన తిరువూరు వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్



విస్సన్నపేట,జనవరి 29 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ మాతృమూర్తి లక్ష్మీదేవి స్వర్గస్తుల కావడంతో ఆమె పార్థీవ దేహానికి తిరువూ-రు వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు విస్సన్నపేట పట్టణ వైసిపి అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు, శిరసాని ప్రకాష్ ఎంపీటీసీ కథల మల్లయ్య వైసీపీ నాయకులు కోట శీను గిరిజన నాయకులు ధారావత్తు శ్రీను సాదుపాటి కోటేశ్వరరావు సూర్య నాయక్ సీతా రెడ్డి తదితరులు సర్పంచి కొండయ్యని పరామర్శించారు .

# గ్రామ సమాఖ్యల అధ్యక్షులకు శిక్షణా తరగతులు



పెడన,జనవరి 29 (వార్తాప్రభ) : మండలంలోని గ్రామ సమాఖ్యల అధ్యక్షులకు మూడు రోజుల శిక్షణా తరగతులను మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. విజన్ బిల్డింగ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల గ్రామ సమాఖ్యల కలల నిర్మాణం కు సంబంధించిన విషయాలపై వెలుగు సిబ్బంది అవగాహన కల్పించారు. ఈనెల 27వ తేదీన ఈ శిక్షణా తరగతుల కార్యక్రమం ప్రారంభమై మూడు రోజులపాటు జరిగింది. రానున్న ఐదు సంవత్సరాలలో మండల గ్రామ సమాఖ్యలు స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ కే వై దాసు వి శ్రీదేవి అవగాహన కల్పించారు ఆదాయాన్ని సమీకరించి ఖర్చులను భరించే విధంగా పనిచేయవలసి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సి సి లు కుంచే వెంకటేశ్వరరావు సుజాత తులసి బాల వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చట్టాల గురించి విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలి..

● బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్..



కృత్తివెన్ను,జనవరి 29 (వార్తాప్రభ) : సమాజంలో విచ్చలవిడిగా వివిధ రకాల మోసాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని బంటుమిల్లి ఎస్ఐ ఏ. గణేష్ కుమార్ అన్నారు. స్థానిక బంటుమిల్లి లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల యందు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఆయన, విద్యార్థి దశ ప్రతి మనిషి జీవితంలో చాలా ముఖ్యమైనదని ఈ దశలోనే చట్టాల గురించి తెలుసుకోవడం వలన జీవితంలో ఎదురయ్యే సమస్యల మీద అవగాహన కలిగి ఉంటారని, మీ-రు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండడం వలన మీ కుటుంబానికి మీ గ్రామంలోని వారికి చట్ట పరిధిలో మీరు సాయం చేసిన వారవుతారని తెలియజేశారు. ముఖ్యంగా తెలుసుకోవలసిన విషయాలు అని వివరిస్తూ రోడ్ సేఫ్టీ సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు పోక్సో కేసుల పర్యవసానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా డయల్ 112 ఉపయోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్లకు స్పందించి మోసపోవద్దన్నారు. సైబర్ క్రైమ్ కి సంబంధించి ఏమైనా మోసాలు జరిగిన ఎడల వెంటనే 1930 కు ఫిర్యాదు చేయడం వలన సత్వరమే న్యాయం జరిగే అవకాశం ఉంటుందని అలాగే మైనర్ బాలికలను లైంగికంగా మానసికంగా వేధించిన వారిపై ఫోక్సో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు....

# దళితున్ని దూషించిన వ్యక్తి పై ఎస్సి ఎస్ టి కేసు నమోదు చెయ్యాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య డిమాండ్**



**దంతాలపల్లి జనవరి 29 (వార్తా ప్రభ)**మండల కేంద్రముకు చెందిన గుడిశాల కృష్ణ దంపతులపై మాజీ ఎంపీటీసీ అహంకార పూరితంగా ధళిత కుటుంబాన్ని చులకన భావంతో తులనాడి వారి కుటుంబం లో గొడవలు రేపి వారి కుటుంబాన్ని విచ్చిన్నం చేసే విదంగా అవమానించిన ఘటన పై పోలీసులు ఇంత వరకూ చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కించడం సరికాదు.అణగారిన వర్గాల ఆత్మ గౌరవం సమాజంలో వారి పట్ల చులకన భావం లేకుండా మానవాళి అంతా సమానంగా ఉండాలనే సదుద్దేశంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం లో అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కాపాడడం కోసం మరియు వారి రక్షణ కోసం ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటి చట్టాలను రూపొందించడం జరిగింది అని కానీ నేడు దంతాలపల్లి మండల లో మాత్రం అంబేద్కర్ గారి ఆశయాలను తుంగలో తొక్కుతూ ధళితుల ఆత్మ క్షోభించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారు అని, ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటి చట్టాలను అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే ధళిత కుటుంబాన్ని అవమానకరంగా దూషించిన మాజీ ఎంపిటీసి తదితరులపై ఎస్సీ ఎస్టీ కేసైనందున వారిపై సామాగ్రా విచారణ జరిపి వారిని జైలుకు పంపించాలని ధళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ధళిత జాతి మొత్తం ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సోమారపు లింగన్న మాదిగ హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మధు మండల సలహాదారుడు యాసారపు కమలాకర్, ఎంఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు కామ పరశురాములు, మండల కమిటీ నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్నలక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు.బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని,గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు.మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ ,మురళి ,సురేందర్ , కొప్పుల రమేష్తదితరులు పాల్గొన్నారు.

# ఆవు దూడ గుర్తుపై ఓటెయ్యాలి

**చంద్రారెడ్డిని గెలిపించాలి..-బస్తి నేతల పిలుపు.**



**కూకట్ పల్లి,జనవరి 29(వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎన్నికల్లో మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డిని మరో మారు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఆవు దూడ గుర్తుపై బస్తి వాసులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం పలువురు బస్తి నేతలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు అధ్యక్షునిగా గెలుపొందిన తనను బస్తీకి ఎనలేని సేవలు అందించిన విషయాన్ని గుర్తు పెట్టుకొని 07 న జరిగే ఎన్నికల్లో మరోమారు గెలిపిస్తే బస్తీ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.బస్తీలో నీటి శోఖాన్ని సృష్టించేందుకు బస్తి అధ్యక్షునిగా పోటీలో ఉండి పులి గుర్తుతో బస్తి వాసులు అందర్నీ మింగేసే ప్రయత్నం చేస్తున్న ప్రత్యర్థిని బస్తివాసులు తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.బస్తి లో తిరిగే పులి అనే మృగాన్ని తరిమికొట్టి సాధు జంతువైన ఆవు దూడలను ఆదరించాలని ఈ సందర్భంగా వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు, బస్తి వాసులు పెద్దఎత్తున పాల్గొని చంద్రారెడ్డి ని శాలువతో సత్కరించి ఆవు దూడ గుర్తుపై ఓటు వేస్తామంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు.

# తెర వెనుక "ఘోస్ట్ జర్నలిస్టులు"!!

**● రాసేది ఒకరు... ప్రకటన చేసేది మరొకరు ● అక్షరాస్యత నిల్, డాంభికాలు ఫుల్ ● షాడో జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్న మనీ ● మీడియా సమావేశాల్లో బహిర్గతమవుతున్న "జీరో" ప్రతిభ ● లైన్ రాసేందుకు తాగుతున్న మూడు చెరువుల నీళ్లు ● కథనాలు రాస్తున్నమంటూ గొప్పలు, పబ్లిసిటీ ● మీడియా ప్రపంచంలో కార్బన్ కాపీల ఖతర్నాక్ స్కెచ్ ● విలువలను దిగజార్చుతున్న విజన్ లేని విలేకరులు**






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**తెర వెనుక "గోస్ట్ జర్నలిస్టులు" కాసులకు కక్కుర్తి పడి వార్తలు, వార్తా సమాచారం, వార్త కథనాలు రాసి ఇస్తూ ఫేక్ జర్నలిస్టుల పాలిట వెన్నెముకలాగా నిలుస్తున్నారు. రాసేది ఒకరు... ప్రకటన చేసేది మరొకరు అనేది నిత్యం కనబడుతున్న విశ్వసనీయ తతంగం. అక్షరాస్యత నిల్, డాంభీకాలు ఫుల్ కొడుతున్నారు మీడియా సమావేశాలలో. అయితే వారి దురదృష్టం ఏమిటంటే అలాంటి మీడియా సమావేశాలలోనే వారి అసలు ప్రతిభ బయటపడుతున్నది. పదాలు, పదాల కూర్పు, లైన్ రాయడం రాదు కానీ... కథనాలు మాత్రం రాస్తారంటే నిజమైన అక్షరాస్యత కలిగిన జర్నలిస్టులు విశ్వసించడం లేదు. బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు వార్తలు ఎవరు రాసి ఇస్తున్నారు అని. లైన్ రాసేందుకు మూడు చెరువుల నీళ్లు తాగితే కథనం రాయడానికి పుష్కరం సమయం తీసుకునేట్లు ఉన్నారంటూ చురకలు పెడుతున్నారు. మీడియా ప్రపంచంలో కార్బన్ కాపీల ఖతర్నాక్ స్కెచ్ ప్రస్తుతానికి నెల, రెండు నెలలు పేరు తెచ్చి పెడుతున్న ఘోస్ట్ జర్నలిస్టుల బండారం బయటపడి మీడియా ప్రపంచంలో పబ్లిసిటీ అవుతున్న ఫేక్ జర్నలిస్టుల ప్రతిభ అందరికీ తెలిసిపోయి ఇది ఉత్త కేసు కథ అని పలువురు చివాట్లు, కామెంట్లు చేస్తున్నారు. విలువలను దిగజార్చుతున్న విజన్ లేని విలేకరులు ఒకవైపు, షాడో జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్న మనీ మరోవైపు నశించిపోవాలనీ, నిజమైన అక్షరాస్యత కలిగిన స్వతహాగా రాసే జర్నలిస్టుల ప్రతిభ ఖ్యాతి గడించాలని పలువురి వాదన.

# ఎన్టీపీసీ అధికారులపై ప్రధాని, రాష్ట్రపతికి ఫిర్యాదు!!

**● తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ ● పోలీసు నిర్బంధంలో చేతులు దులుపుకున్న ఆఫీసర్స్ ● ప్రజాభిప్రాయ సేకరణలో మహిళా నేతకు అవమానం ● సమస్యలు, డిమాండ్లు తెలియజేసే హక్కు కల్పించరా ● తాత్కాలికంగా అడ్డుకున్న ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఆగదు ● స్థానికులకే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి ● అత్యధిక సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయాలి ● విద్యా, వైద్యం ప్రోగ్రామ్స్ నిరంతరం కొనసాగాలి ● భూ నిర్వాసితులకు సత్వరమే న్యాయం చేయాలి ● ఎన్విరాన్మెంటల్ పబ్లిక్ హియరింగ్ రిపోర్ట్ "పబ్లిక్ డొమైన్"లో పెట్టాలి ● రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీ అధికారులపై ప్రధాని, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు బుధవారం మీడియా ప్రకటనలో.... మంగళవారం ఎన్టిపిసిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం తూతూ మంత్రంగా చేపట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసు నిర్బంధంలో ఆఫీసర్స్ చేతులు దులుపుకున్నరు అని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో బీజేపీ మహిళా నేత అయిన తనకు మైక్ ఇవ్వకుండా అవమానించారు అని తెలిపారు. కార్యక్రమం చివరి సమయంలో, ఎవరు లేని సందర్భంలో నియోజకవర్గ స్థాయి మహిళా నేతను పిలవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సమస్యలు, డిమాండ్లు తెలియజేసే హక్కు కల్పించని అధికారులు స్థానికులకు న్యాయం చేస్తామంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. తాత్కాలికంగా అడ్డుకున్న ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఆగదు అని తెలిపారు. స్థానికులకే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. అత్యధిక సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయాలి అని అన్నారు. విద్యా, వైద్యం ప్రోగ్రామ్స్ నిరంతరం కొనసాగాలి అని అన్నారు. ఎన్విరాన్మెంటల్ పబ్లిక్ హియరింగ్ రిపోర్ట్ ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి అని తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ ఫస్ట్... హెల్మెట్ మస్ట్!!

**● సరదా డ్రైవింగ్ సమయంలో చూపించొద్దు ● కుటుంబాలకు కాబోయే పెద్దదిక్కు విద్యార్థులే ● రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు ● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా**






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ రూల్స్ ఫస్ట్... హెల్మెట్ మస్ట్ అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత మాస్ ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ సిఐ మాట్లాడారు. విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ..... సరదా డ్రైవింగ్ సమయంలో చూపించొద్దు అని తెలిపారు. కుటుంబాలకు కాబోయే పెద్దదిక్కు విద్యార్థులే అని అన్నారు. బాగా చదువుకొని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ నియమనిబంధనలను పాటిస్తూ ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. అనంతరం షీ టీం సభ్యురాలు స్నేహలత గర్ల్ స్టూడెంట్స్ ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులకు గురి అయితే షీ టీంను సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఎన్.సి.సి. స్టూడెంట్స్ ర్యాలీ చేపట్టారు. అవగాహన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ట్రాఫిక్ ఎస్ఐ, లెక్చరర్లు ఎన్.సి.సి.స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పోరాటం, అరెస్టులు కోరుకంటికి కొత్త కాదు!!

**● పోలీస్ పహారాలో ప్రజాభిప్రాయ సేకరణ సిగ్గుచేటు ● ప్లాంట్ విస్తరణ సమస్య కాకూడదు ● డిమాండ్ల పరిష్కార మార్గం చూపాలి ● స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ● బూడిద మింగే బతుకులకు భరోసా కల్పించాలి ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్లాంట్ విస్తరణ సమస్య కాకూడదు అని డిమాండ్ల పరిష్కారం చూపే మార్గం కావాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు డిమాండ్ పత్రం అందజేశారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, బూడిద మింగే బతుకులకు భరోసా కల్పించాలి అని, అధిక మొత్తంలో సిఎస్ఆర్ నిధులు కేటాయించి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి అని, డిమాండ్ పత్రంలో కోరినట్లు తెలిపారు. విజ్ఞప్తి పత్రం అందజేసిన అనంతరం బయట మీడియాతో మాట్లాడుతూ.... పోరాటం, అరెస్టులు కోరుకంటికి కొత్త కాదు అని, పోలీస్ పహారాలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభావిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతమైన కమిషనరేట్ పక్క స్థలాలకు తరలించాలని డిమాండ్ చేశారు. లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం విస్తృతం చేస్తామని ఎన్టీపీసీ యాజమాన్యానికి అల్టిమేటం తెలిపారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

# రజకులపై అగ్రవర్ణ పెత్తానదారుల దాడులను ఖండించండి

**చిటికెన ముసలయ్య పై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి**

**పున్నం సారయ్య రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి**



**తొర్రూరు,జనవరి 29(వార్తా ప్రభ )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం పాల్వంచ రెవెన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్లు పట్ట కలిగి ఉన్నటువంటి చిటికెన ముసలయ్య భూమిలో అంతకు నీరు పెట్టేందుకు ఉదయం 9 గంటల సమయంలో చేను వద్దకు వెళ్లిన భూమి యజమాని చిటికెన ముసలయ్య పై పాల్వంచకు చెందిన సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, కోటిపల్లి సాయిబాబు, ఆయన కుమారులు రమేష్,మహేష్ వారి అనుసారులు 45 మందిని తీసుకువెళ్లి ముసలయ్య పై కర్రలతో ముకుమ్మడిగా దాడి చేసి కిందపడేసి తొక్కి విచక్షణ రహితంగా కొట్టి, అడ్డు వెళ్లిన కందూరి రాము,తేజ లను కూడా కర్రలతో కొట్టి చంపడానికి ప్రయత్నం చేశారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కు చెందిన వ్యవసాయ డాక్టర్ తో పంట మొత్తం తొక్కించి ధ్వంసం చేశారు.గత రాత్రి సమయంలో సిసి కెమెరాలు కూడా సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, లు తగలబెట్టినారు. అట్టి విషయమై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తీవ్ర గాయాలు పాలైన చిటికెన ముసలయ్యనీ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని, లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని రజాక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య డిమాండ్ చేశారు.

# గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కి చెక్ పవర్ రద్దు




**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి నిధులు గొల్లపల్లి గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి డ్రా చేసిన మొత్తం 14,55,326 రూపాయలలో 73,975 రూపాయలకు సరైన ఓచర్ల గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండా అదే విధముగా 3,15,764 రూపాయలకు ఓచర్లు ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ యొక్క సరైన తీర్మానం ఆమోదం లేకుండా నగదును కొనుగోలు చేసిన వెండర్స్ కు కాకుండా ఇతరులకు చెల్లింపు చేయుట వలన దుర్వినియోగం జరిగాయని గొల్లపల్లి గ్రామస్తులు ఉడతా హజరతయ్య 09 జూలై 2024 న జిల్లా సంబంధిత ఉన్నతాధి కారులకు ఫిర్యాదు దాఖలు చేయడం జరిగింది.ఈ ఫిర్యాదుని పరిశీలించిన డిపిఓ దీనిమీద పూర్తి పరిశీలన చేసి నిర్ధారణ గావించి గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కి ఆరు నెలల పాటు తాత్కాలిక చెక్ పవర్ రద్దు చేసినట్లు తెలిపారు.ఎటువంటి నగదు డ్రా చేసేందుకు వీలు లేకుండా గ్రామ సర్పంచ్ కి చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు షోకాజ్ నోటీసు ద్వారా అధికారికంగా తెలిపారు. చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి సంబంధించి ఉడత హాజరత్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు గతంలో 04 ఏప్రిల్ 2021 నుండి 08 జులై 2024 వరకు రాబడిన అన్ని నిధులు అక్రమంగా దుర్విని యోగం చేశారని సదరు సర్పంచి పై ఫిర్యాదు దాఖలు చేయడం జరిగినది. దీనిమీద శ్రీయుత నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఆర్ఓసి నంబర్ 2535/2024 A1తేది 10 జులై 2024 మరియు 23 అక్టోబర్ 2024 నఅలాగే డివిజనల్ పంచాయతీ అధికారి ఆత్మకూరు వారి ఆర్వోసీ నంబర్ 45/24 తేది 09 డిసెంబరు 2024 శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఆరోసి నంబర్ 2535/2024 A1 షోకాజ్ నోటీసు తేదీ 18 డిసెంబర్ 2024 ప్రకారం ఉన్నతాధి కారులు గ్రామ సర్పంచ్కి చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్**



**ఇబ్రహీంపట్నం, జనవరి 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీం పట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ సూచించారు. మూలపాడు ఎస్సీ కాలనీలో బుధవారం సాయంత్రం సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితులు ఫోన్ కాల్స్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారు, అర్ధరాత్రులు గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అలాగే సురక్ష కమిటీని నియమించామన్నారు. నిత్యం నిఘా ఉంటుందన్నారు. నిర్మానుష్య ప్రాంతాలైన ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు, ట్రక్ టెర్మినల్, మూలపాడు బటర్ ఫ్లై పార్కు రోడ్డులో జాగ్రత్త వహించాలన్నారు. సమావేశంలో ఎస్సైలు ఫణీందర్, విజయలక్ష్మి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, మహాలక్ష్మి, సురక్ష కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికల సందడి

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో శాసనమండలి ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. రెండు రాష్ట్రాల్లోనూ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేసణ విడుదల చేయనుండగా, అదే నెల 27న ఎన్నిక జరుగుతుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రెండు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీతోపాటు ఉభయగోదావరి, క్రిష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించనున్నారు. అదేవిధంగా తెలంగాణలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీతోపాటు ఇదే జిల్లాల పట్టభద్రస్థానానికి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. షెడ్యూల్ విడుదల కావడంతో మొత్తం రెండు రాష్ట్రాల్లో ఆయా జిల్లా పరిధిలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లైంది. ముఖ్యంగా తెలంగాణలోని హైదరాబాద్ మినహా మిగతా ప్రాంతంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాల్సివుంటుంది. మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాల్లో కోడ్ అమలులోకి రావడంతో కొత్తగా ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలను చేపట్టకూడదని ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను పక్కన పెడితే రెండు రాష్ట్రాల్లో మూడు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నిక రసవత్తరంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాలపై కన్నేసిన కూటమి ఏడు నెలల కిందటే అభ్యర్థులను రంగంలోకి దింపింది. గోదావరి జిల్లాలకు కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, గుంటూరు-క్రిష్ణా జిల్లాల అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేయనున్నారు. ఇప్పటికే ఈ నియోజకవర్గాల్లో ఓటర్ల చేర్పులపై కూటమి నేతలు ప్రణాళిక ప్రకారం నడిచారు. అదేవిధంగా తెలంగాణలో రిటైర్ కాబోతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మళ్లీ పోటీకి విముఖత చూపుతున్నారు. ఆయన ఏదైనా నామినేటెడ్ పదవి లేదా రాజ్యసభ సీటును ఆశిస్తున్నారు. దీంతో ఈ స్థానంలో అభ్యర్థిని ఎవరిని నిలుపుతారనేది తెలియాల్సివుంద. మరోవైపు ఈ స్థానం నుంచి పోటీకి బీఆర్ఎస్ నేతలు ఉవ్విళ్లూరుతున్నా, అధినేత కేసీఆర్ మాత్రం వద్దని వారిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఏపీలో ప్రతిపక్షం వైసీపీ కూడా ఈ ఎన్నికలను బహిష్కరించే ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు.

## సి డి ఎమ్ ఏ డాక్టర్ సంపత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ సర్వేసెస్ అసోసియేషన్ ప్రతినిధులు



విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సారథ్యంలో, ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ సర్వీసెస్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్, ప్రస్తుత ప్రెసిడెంట్ టి నాగేశ్వరరావు అసోసియేట్ ప్రెసిడెంట్ కొండూరు శివరాం ప్రసాద్, విఎంసి యూనిట్ ప్రెసిడెంట్ శ్యామ్ సురేంద్రబాబు, స్టేట్ సెక్రటరీ జి శ్రీకృష్ణదేవరాయలు , మరియు ఇతర సభ్యులు అందరూ కలిసి బుధవారం సిడిఎంఏ డాక్టర్ పి సంపత్ కుమార్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి రాష్ట్రంలో గల 17 మునిసిపల్ కార్పొరేషన్ల ఉద్యోగుల సమస్యల గురించి ఆయనకు వివరించారు. దానికి స్పందించిన సంపత్ కుమార్ మాట్లాడుతూ.... మీ సమస్యల పరిష్కారానికి సమయము కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సంపత్ కుమార్ కి అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## వెలగలేరు గ్రామంలో పొలం పిలుస్తుంది

### వరి,ప్రత్తి పంటల సాగుపై 8వ తరగతి విద్యార్థులతో క్షేత్రస్థాయి పరిశీలన



జి.కొండూరు జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి):మండలంలోని వెలగలేరు గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా గ్రామ శివారులోని చనమోలు పకీర్ రాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు వరి, ప్రత్తి పంటల సాగు విధానం పై ఏవో రామ్ కుమార్ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం పంటల సాగు పద్ధతి పై విద్యార్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించా రు.పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన 9మంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షం లో నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనిత, అరుణ, అఖిల, శిరి, సాయి, రాంబాబు, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు,స్థానిక ఎరువుల దుకాణా దారుడు రవిప్రసాద్ పాల్గొన్నారు.

## చిరునవ్వు ఒక వరము



చిరునవ్వులు తేజము
వదనానికి అందము
పెదవులతో వాటికి
అంతులేని బంధము
ఉంటే దరహాసము
ముఖమున మధుమాసము
లేకుంటే మాత్రము
కడు కళావిహీనము
తరువుల ఆకుల్లా
తనువుల వలువల్లా

అందాలే పంచును
ఆరోగ్యం పెంచును
ఖర్చు అసలు లేనిది
హానికరము కానిది
వరము మందహాసము
ఔషధం లాంటిదది

గద్వాల సోమన్న
,
9966414680

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ క్లాస్ -2 సూపర్ వైజర్స్ 2025- డైరీ ఆవిష్కరణ

విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,సి హెచ్ ద్వారకా తిరుమలరావు చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ క్లాస్2 సూపరవైజర్స్ 2025 డైరీ ని బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ, ప్రజా రవాణాలో ప్రయాణీకుల పట్ల మన ఆర్టీసీ పాత్ర ఎంతో ప్రముఖమైనది. ప్రజా రవాణా సేవలో ప్రయాణీకుల మన్ననలతో పాటు ఎన్నో అవార్డులు, రివార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పని తీరులో ఇతర రోడ్డు రవాణా సంస్థల కంటే మెరుగైన స్థాయిలో ఉండి ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. ఇందులో సూపర్ వైజర్స్ నిరంతర కృషి, అంకిత భావం ఇమిడి ఉందని తెలియ చేశారు. ఈ డైరీలో పొందుపర్చిన సమాచారం, అధికారులకి మరియు సూపర్ వైజర్లకి రోజు వారి విధులలో ఎంతగానో ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సి హెచ్ వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్ ఏ విష్ణా రెడ్డి, కోశాధికారి బి పూర్ణ



చంద్ర రావు, సి హెచ్ రామ కృష్ణ, అలీషా అలీ, ఎమ్ సతీష్ కుమార్ రెడ్డి, ఎమ్ ఎన్ ప్రశాంత్, ఎల్ శ్రీను నాయక్ మరియు అన్ని విభాగాలలో పని చేసే క్లాస్-2 సూపర్ వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నగరాల దేవస్థానం కమిటీ పాలకవర్గం కోసం మోగనున్న ఎన్నికల నగారా

● ఒకే కులంలో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధమే..... ● ఇప్పటికే ఎన్నికల కోసం ఎదురు చూసీ చూసీ ఆగిపోయిన కళ్యాణ మండపం అభివృద్ధి పనులు ● దాటి పోతున్న వివాహాది శుభకార్యక్రమాల శుభ ఘడియలు

(యేమినేని వెంకట రమణ)

విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడలో రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలిపోటములు నిర్ధారించే సత్తా ఉన్న నగరాల కులస్తుల్లో అంతర్గత కుమ్ములాటలు దేవస్థానం కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక జరుపుకోలేని దుస్థితికి చేరుకొన్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఎప్పుడో జరగాల్సిన ఎన్నికల కోసం ఎన్నికల అధికారి వేట మొదలెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత పాలకవర్గం గడువు ముగిసినా సకాలంలో దేవస్థానం నూతన పాలక వర్గాన్ని ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో వందలాది పెళ్లిళ్లు జరిగిన చిట్టినగర్ నగరాల దేవస్థానం కళ్యాణ మండపం ఆధునిక హంగులు పనులు ఆగిపోయాయి.ఆ కళ్యాణ మండపం వివాహాలు జరపడానికి అందుబాటులో లేకుండా పోయింది. ఆదాయానికి గండి పడింది. నగరాల కులస్తులు అన్ని రాజకీయ పార్టీల్లో హేమహేమీలున్నారు. దేవుని సేవలు చేయడానికి దేవస్థానం పాలక వర్గం ఏకగ్రీవంగా చేయలేక పోతున్నారు. ఎప్పటికప్పుడు ఏకగ్రీవంగా ఎన్నిక కోసం కులపెద్దలు చేస్తున్న ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరు లా ఉంటుందే గానీ సఫలీకృతం కావడంలేదనే అపవాదుని మూటగట్టుకొంటూనే వున్నారు. భారత దేశంలో ప్రఖ్యాతి గాంచిన కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ మ్యుచ్యువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్



స్టోర్స్ సంస్థ లో వేలాదిమంది షేర్ హోల్డర్లు వున్నారు. అన్ని రకాల కులమతాలకు చెందిన వారు ఆ సంస్థ లో వున్నారు. వేలాది కోట్ల రూపాయలు టర్నోవర్ వున్న ఆ సంస్థ లోనే ఏకగ్రీవంగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకే కులానికి చెందిన నగరాల దేవస్థానం పాలకవర్గం కోసం ఎన్నికల జరగడం నిజంగా విచారకరమే..దేవస్థానం పాలకవర్గం ఎన్నికల్లో రాజకీయ పార్టీల రంగులు పులమకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన జరిగితే మిగతా కులస్తులకు నగరాలు ఆదర్శంగా వుంటారు. కులపెద్దలు, రాజకీయ పార్టీల కురువృద్ధులు ఏకగ్రీవంగా ఎన్నికైన కోసం పడుతున్న తపన వృధా కాకుండా ఈ సారైనా పీతల బుట్టలో పీతల్లాగా ఒకరు ఏకగ్రీవంగా కోసం ముందుకు అడుగేస్తుంటే మరొకరు వెనక్కి లాగకుండా దేవుని సన్నిధిలో సేవకు ఒక్కతాటిపై నడుస్తారని ఆశిద్దాం....

## ఇంటర్మీడియట్ పరీక్షల పై అధికారులతో సమావేశం

### - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలిపట్నం జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు ఇంటర్మీడియట్ థియరి ఎగ్జామ్స్ మార్చి 1వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని, 20వ తేదీ వరకు జరుగుతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ/ ఎయిడెడ్ /సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలు 55, ప్రైవేట్ జూనియర్ కళాశాలు 114, మొత్తం 169 కళాశాలలు ఉన్నాయని అన్నారు. జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం మొదటి సంవత్సరం 24,557 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 20,873 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 63 థియరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా తగిన భద్రతతో డిస్ట్రిక్ట్ స్ట్రాంగ్ రూములో భద్రపరచాలని, అక్కడ నుంచి వివిధ పోలీస్ స్టేషన్లకు, అక్కడినుండి పరీక్షా కేంద్రాలకు తరలించినప్పుడు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ఏరోజుకారోజు జవాబు



పత్రాలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ డిస్పాచ్ చేయుటకు పోస్ట్ ఆఫీస్ లలో తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రూరల్ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుటకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణ మానిటరింగ్ చేయాలన్నారు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కొన్ని చోట్ల కాంపౌండ్ వాల్ తక్కువ ఎత్తు ఉన్న చోట్ల జంప్ చేసి వచ్చే అవకాశం గలచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు పోలీస్ సిబ్బంది విజిట్ చేసి ఇలాంటి ప్రదేశాలు గుర్తించాలన్నారు. డిఆర్వో కె చంద్రశేఖరరావు, ఆర్ ఐ ఓ పిబి సాల్మన్ రాజు, జిల్లా పరీక్షల కమిటీ ప్రత్యేక అధికారి ప్రసాద్ శాస్త్రి, సభ్యులు ఎన్ వి నరసింహారావు, పి నాగ రవి, జి వెంకటరమణ సమావేశంలో హాజరు కాగా, డీఈవో పివిజే రామారావు డి పి టి ఓ వాణిశ్రీ, డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ ఎస్ శర్మిష్ట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో బంగారు బాల్యం పై అవగాహన కార్యక్రమం

### బంగారు బాల్యం పై అవగాహన కల్పించిన కలెక్టర్ తమీమ్ అన్సారియ



కనిగిరి జనవరి 29 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని షాదీ ఖానా లో బంగారు బాల్యం పై ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలను ఎదగనిద్దాం అందుకే ప్రభుత్వం బంగారు బాల్యం కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని రూపకల్పన చేశామన్నారు. బాలల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామాల్లోని బడి బయట పిల్లలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని, వారిని ఓపెన్ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ బాల కార్మికులు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, బాలికలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పసి పిల్లల నవ్వులే దేశానికి వెలుగులని, వారి చదువులే నూతన బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని, బంగారు బాల్యం తోనే మహోన్నత ప్రపంచం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్




చైర్మన్ అబ్దుల్ గఫార్,ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవోలు, ఎం ఈ ఓ లు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోన అబ్రహం దాస్ భౌతిక గాయానికి నివాళులర్పించిన వీరాబత్తిన సుధా.



కైకలూరు జనవరి 29 (వార్తా ప్రభ) ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,సీతనపల్లి లో దళిత నాయకులు కోన అబ్రహం దాస్ మరణ ించినారు.వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,గడిదేశి విజయ్ కుమార్,సీతనపల్లి గ్రామ టిడిపి నాయకులు నూకపెయ్యి శ్రీరాములు,దళిత నాయకులు అందుగల జయకుమార్,పంతగాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్



విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సౌరభ్ గౌర్ బుధవారం సచివాలయంలో ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సమావేశం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో ఉన్న మంత్రి కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాలపై చర్చించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలకు నాణ్యమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు పాలనలో సమర్థతను పెంచాలని సూచించారు.కమిషనర్ సౌరభ్ గౌర్, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## హెల్మెట్ వినియోగం తప్పనిసరి - జిల్లా రవాణా శాఖ



మచిలిపట్నం జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని జిల్లా రవాణా శాఖ అధికారి బిఎస్ఎస్ నాయక్ అన్నారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు ఆదేశాలతో గురువారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేయడంపై మహిళా పోలీసులతో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ లో మచిలీపట్నం టౌన్ సర్కిల్ మహిళా పోలీసులు, శక్తి టీమ్స్, స్పెషల్ పార్టీ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బైక్ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి ప్రారంభమై, లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోటవారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మహిళా పోలీసులు ద్విచక్ర వాహనాలు నడిపిస్తూ, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం ఎంత అవసరమో ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ మరియు ట్రాఫిక్ ఎస్ఐలు ఇంచార్జ్ డిటిఓ శ్రీనివాస్ నాయక్ , ఎంవిఐ సిద్దిక్ , ఏఎంవీఐ సోనీ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## వరిలో ఎలుకల నివారణ చర్యలు చేపట్టండి




చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ) చేజెర్ల మరియు మడపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శశిధర్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలుకల వలన వరి పంటలో చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. దాని నివారణ కొరకు సామూహిక ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.దీనికి ప్రభుత్వం ఉచితంగా బ్రోమోడైలీన్ మందు ఇస్తుందని అది ఎలా పెట్టాలో డెమో చూపించారు. అనంతరం రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మీ నరసారెడ్డి విఎఎ మమత రైతులు పాల్గొన్నారు.

## అమీరాను పరామర్శించిన పామూరు టిడిపి ముస్లిం శ్రేణులు



కనిగిరి జనవరి 29 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టిడిపి నాయకులు, ఎా వ ు ా ం ు గ్రా మ ు వ ం చా య ు తీ మాజీ వార్డు మెంబరు షేక్ అమీర్ భాషను బుధవారం పామూరు పట్టణ టిడిపి శ్రేణులు ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల గుండెకు సంబంధించిన వ్యాధితో అస్వస్థతకు గురైన అమీర్ భాష గుంటూరులో మెరుగైన వైద్యం చేయించుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన అమీరా తో పామూరు పట్టణ ముస్లిం శ్రేణులు ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ యూనిట్ ఇంచార్జ్, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, మాజీ ఏఎంసి డైరెక్టర్ మొబీనా మౌలాలి, పామూరు టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్, సింగనపల్లి హాజీ మస్తాన్, జిలాని భాష, లిబర్టీ భాష,మస్తాన్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత షేక్ చిన హాజిమలన్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

# జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ 1.40 లక్షల కోట్లు ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదు

## - శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 29 (వార్తప్రభ)**పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తాతయ్య మాట్లాడుతూ. రూ 10 లక్షల కోట్లు అప్పు ఉందని . ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం ప్రభుత్వం పై పడుతుందని .లక్ష 40 వేల కోట్లు చెల్లింపు భారం.ఆర్థిక వ్యవస్థ దివాళా పరిస్థితి లో ఉందని అన్నారు.గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ. 22 వేల కోట్లను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెల్లించింది అన్నారు. అప్పులు కూడా పట్టని స్థితి ఏర్పడింది అన్నారు. ఏడాదికి రూ. 71 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లించాలి. ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారింది అని అన్నారు.జగన్ పెట్టిన బకాయిలు కొన్ని(1) డిగ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు. ఫీజు రియంబర్స్మెంట్ - 450 కోట్లు.చిక్కీలు, కోడిగుడ్లు - 256 కోట్లు. వసతి దీవెన - 989 కోట్లు. (2) ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800 కోట్లు (3) ధాన్యం బకాయిలు రూ. 1600 కోట్లు (4) ఉద్యోగులకు బకాయిలు రూ.20,000 కోట్లు (5) ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ.19,000 కోట్లు (6) గృహ నిర్మాణం బకాయిలు రూ.7,800 కోట్లు (7) ఉపాధి హామీ బకాయిలు రూ.2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1. 40 లక్షల కోట్లు ఉన్నవి. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు.తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి కుటుంబ లూటి 8 లక్షల కోట్లు ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రూ. 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు అన్నారు. భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి వడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారన్నారు. టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యం లో చేతివాటం చూపారు అన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, మన్నె భాస్కరరావు, వంకాయలపాటి బ్రహ్మం, వంకాయలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో బి.ఎడ్, బి.ఎస్.సి నర్సింగ్ కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) నిర్వహించే బి.ఎడ్, బి.ఎస్.సి నర్సింగ్కోర్సులకు 2025 సంవత్సరానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి.ఆర్.శర్మ బుధవారంపత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను దేశవ్యాప్తంగా మార్చి 16వ తేదీఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో విజయవాడమరియు తిరుపతిలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి21వ తేదీ ఆఖరు తేదీ గా యూనివర్సిటీ నిర్ణయించిందని, అలాగే అర్హతగల అభ్యర్థులు ఇగ్నో వెబ్ సైట్ను సందర్శించి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ఇతర వివరాలకు కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గానిలేదా దగ్గరలోని ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారసంప్రదించాలన్నారు.

# పాడి రైతులకు అండగా ప్రభుత్వం

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**
**గుంటుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే**



**ఇబ్రహీంపట్నం జనవరి 29(వార్తా ప్రభ ప్రతినిధి):-** పాడి రైతులకు ప్రభుత్వ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,వారు స్వయం సమృద్ధి సాధించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మండల పరిధిలో గుంటుపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బుధవారంనాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందులు పంపిణీ, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు అవగాహన సదస్సులను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశుపోషకులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరెడ్డిపల్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కలువాయి జనవరి 29 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి ప్రతాప్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమలో మండల వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం వరి ఎక్కువ మోతాదులో సాగు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో పంట నమోదు 94 శాతం పూర్తి అయిందని పంట నమోదు చేసుకోని రైతులు ఎవరైనా వున్నట్లైతే రైతు సేవాకేంద్రాల లో పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలవలన పంట నష్టం జరిగినట్లయితే ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకోవచ్చు అని తెలిపారు.అదేవిధంగా వరి పైరు లో ఎలుకలు బెడద నివారణకి రోడ్ అండ్ కంట్రోల్ కింద పూర్తి రాయతీతోటి ఎలుకల మందు సరఫరా చేయడం జరుగుతుందని రైతు సోదరులు వినియోగించుకోవా లని కోరారు.అదేవిధంగా వరి పంటలో అధిక మొత్తంలో యూరియా వాడటం వలన అగ్గి తెగులు వస్తుందని యూరియాతో పాటు పొటాష్ కూడా కలిపి తక్కువ మోతాదులో వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ నరేష్ కుమార్ ఏఇఓ రామకృష్ణ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

- ప్రగతిబాట దూసుకెళ్తున్న పల్లెలు
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- గుంటుపల్లి మరియు తుమ్మలపాలెంలో పల్లెపండుగలో నిర్మించిన రహదారులు ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం జనవరి 29(వార్తా ప్రభ ప్రతినిధి):-**కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ ఏర్పడిందని, ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లెలు ప్రగతిబాట పడుతున్నాయని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్. 'పల్లెపండుగ' కార్యక్రమంలో శంకుస్థాపన చేసిన రహదారుల నిర్మాణం పూర్తి కాగా వసంత వెంకట కృష్ణప్రసాద్ బుధవారం నాడు పలు రహదారులను ప్రారంభించారు. మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మరియు తుమ్మలపాలెం గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను ప్రారంభించారు. అనంతరం రూ.15లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపుగా అన్ని గ్రామాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణం పూర్తి అవుతున్నట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.27.52 కోట్ల ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.ఇవికాక నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. ఇప్పటికే గుంతలు రహదారులుగా అభివృద్ధి చేసేందుకు మరమత్తు పనులు చేపట్టినట్లు కూడా పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న దార్శనికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌని(పుష్య)అమావాస్య సందర్భంగా శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ప్రత్యేక హెూమాలు



**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం లో బుధవారం మౌని (పుష్య) అమావాస్య సందర్భం గా సామూహిక శ్రీ దశ మహా విద్య హెూమం నిర్వహించారు. భారతీయ హైందవ సంప్రదాయం ప్రకారం మౌని అమావాస్య కి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ సందర్భంగా హిందూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దానిలో భాగంగా కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఈ హెూమం జరిపారు. ఈ హెూమంలో పాల్గొనడం వల్ల ఆయుర్ ఆరోగ్యములు లభించి ఋణ బాధలు మరియు గ్రహ దోషాలు పోయి సుఖ సంతోషాలు తో జీవిస్తార ని గురూజీ శ్రీశ్రీశ్రీ కరుమారి దాస్ (కరుణ స్వామి) తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది కోరగంజి హేమంత్ కుమార్ ,చిన్న కోటేశ్వరరావు,చిన్న శ్రీనివాస రావు దంపతులు పాల్గొన్నారు. మౌని అమావాస్య సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకు న్నారు. అలాగే అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# విజయవాడను రైల్వే హబ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దాం

**కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం**
**రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల డీపీఆర్లను సిద్ధం చేయండి**
**ప్రజాప్రయోజనాల దృష్ట్యా సమష్టి కృషితో పనులు పూర్తిచేద్దాం**
**దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అంశాలకూ ప్రాధాన్యత**
**విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్( చిన్ని)**



**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో రైల్వే ప్రాజెక్టులు, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ, బుల్లెట్ ట్రైన్, మెట్రో లైన్ నిర్మాణం వంటి వాటిని కేంద్రం దృష్టికి తీసుకొచ్చి అనుమతులు, నిధులు మంజూరుకు తనవంతు కృషిచేసి, విజయవాడ నగరాన్ని రైల్వే హబ్గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు.రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు బుధవారం జిల్లా కలెక్టరేట్లో ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర.. దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను సమష్టి భాగస్వామ్యంతో సత్వరం పూర్తిచేసేందుకు అవసరమైన డీపీఆర్లను త్వరితగతిన సిద్ధం చేయాలని, ఇప్పటికే చేపట్టిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.. డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) నరేంద్ర ఎ.పాటిల్ దృష్టికి తీసుకొచ్చారు.రైల్వేతో ముడిపడిన ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఎస్టేట్ సెక్షన్ల అంశాలపై సమావేశం దృష్టిసారించింది. విజయవాడను ఇబ్బందిపెట్టిన వరదలు పునరావృతం కాకుండా రైల్వే భాగస్వామ్యంతో చేపట్టాల్సిన పనులు నిరాటంకంగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రెయిన్లలో పూడికతీత, పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు మ్యాన్హెూళ్ల వద్ద తేలియాడే చెత్తాచెదారం తొలగింపు, సీసీ అప్రోచ్, ఆర్వోబీ/ఆర్యూబీల మంజూరు, నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, డీపీఆర్ల తయారీపై కూలంకషంగా చర్చించి, తక్షణ కార్యాచరణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.సమావేశంలో పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థల అభివృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్లను వెంటనే సిద్ధం చేసి, అనుమతులు సాధించేలా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. గుణదల వద్ద రోజుకు 180సార్లు గేటు పడుతుండటంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన వంతెన పనుల పూర్తికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. గుణదల రైల్వే వంతెనకు సంబంధించిన డీపీఆర్ను రైల్వే బోర్డుకు సమర్పించడం జరిగిందని, వీలైనంత త్వరలో అనుమతుల మంజూరుకు కృషిచేస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు.గతంలో ఎన్నడూలేని విధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల విజయవాడ నగర ప్రజలు ముంపుబారిన పడి ఆర్థికంగా కోట్లాది రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. బుడమేరు ఆధునికీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న తరుణంలో వాటికి అనుగుణంగా రైల్వేకు సంబంధించిన అండర్ పాస్లు, ఓవర్ బ్రిడ్జిలు, డ్రెయిన్లను అభివృద్ధి చేసేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. వాంబే కాలనీ ఆర్వోబీ నిర్మాణంతో పాటు సింగ్ నగర్ - రామకృష్ణాపురం అదనపు వెంట్ ఏర్పాటు పైనా దృష్టిపెట్టాలన్నారు. పశ్చిమలో వన్టౌన్ ట్రాఫిక్ కష్టాలను తొలగించడంతో పాటు సితార, చర్చి, శివాలయం వద్ద సర్కిళ్ల అభివృద్ధికీ చొరవచూపాల్సిన అవసరముందని శివనాథ్ తెలిపారు.కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, బుడమేరు ఆధునికీకరణతో పాటు విజయవాడ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందని.. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్మాణాలకు అనువైన వేసవిలో వివిధ అభివృద్ధి పనుల పూర్తికి స్పష్టమైన కార్యాచరణతో, సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, రైల్వే అధికారుల సమన్వయంతో ప్రజావసరాలను తీర్చే ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పనులు పూర్తిచేసేందుకు కృషిచేస్తామన్నారు. అవసరం మేరకు త్వరితగతిన జాయింట్ ఇన్స్పెక్షన్లు నిర్వహించనున్నామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు రైల్వేశాఖ చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తద్వారా నగరాభివృద్ధికి మరిన్ని నిధులు సమకూరుతాయన్నారు.

**సమన్వయ సమావేశాలతో మెరుగైన ఫలితాలు: డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్** రాష్ట్ర ముఖ్యమంత్రి రైల్వే ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టిసారించారని, పెద్దఎత్తున ప్రణాళికలతో ముందుకెళ్తున్నారని, ఈ నేపథ్యంలో విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో పనుల పూర్తికి ఇలాంటి సమన్వయ సమావేశాలతో మెరుగైన ఫలితాలు ఉంటాయని డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ అన్నారు. వచ్చే రెండేళ్ల సమయం చాలా కీలకమైందని, సమష్టి కృషితో పనుల సత్వర పూర్తితో రాష్ట్ర అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. భద్రత దృష్ట్యా రైల్వే వంతెనల నిర్వహణ అత్యంత కీలకమైందని.. ఈ వంతెనల వద్ద చేపట్టే డ్రెయిన్లలో పూడికతీత వంటి పనులను వివిధ శాఖల సమన్వయంతో జాగ్రత్తగా చేపట్టేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఎస్.వరుణ్బాబు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి నెల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

- డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచన
- తుమ్మలపాలెంలో ఉచిత వైద్యశిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం జనవరి 29(వార్తా ప్రభ ప్రతినిధి):-** కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెల ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఎన్టీటీపీఎస్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికింది. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, వైద్యులను వివిధ పరీక్షల గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టిటీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వాస్తవానికి ఎన్టిటిపిఎస్ ను గతంలోనే పూర్తిగా మూసివేయాల్సి ఉందన్నారు. కానీ విద్యుత్తు అవసరాల దృష్ట్యా కాలపరిమితిని పొడిగించినట్లు వెల్లడించారు. బూడిద కాలుష్యం నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాలుష్య నివారణకు విస్తృతంగా చెట్లు నాటడం కూడా ముఖ్యమన్నారు.ఎన్టీటీపీఎస్ నుంచి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 4 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారన్నారు. ఇంకా ఎన్టీటీపీఎస్ నుంచి రావలసిన సి.ఎస్.ఆర్ నిధులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. తుమ్మలపాలెం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఈ వి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, ఎంపీపీ పాలడుగు జోత్స్న, గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకటరమణ, తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి సరోజ బాయి, ఎన్డీఏ మహాకూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 31 కల్లా ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ వారు జారీ చేసిన పట్టాలను గజం కేవలం 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు జనవరి 31 ఆఖరితేదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. పాయకాపురం, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలలో విజయవాడ నగరపాలక సంస్థ వారు కేటాయించిన పట్టాలను గజం 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్లో జరుగుతుందని, ఇంకా ఇళ్ళ రిజిస్ట్రేషన్లు ఎవరివైతే చేయించుకోవాలో జనవరి 31 తేదీ కల్లా ఇంటి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని, ప్రభుత్వం వారు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

# సురక్ష కమిటీ ఏర్పాటు చేసిన ఎస్ఐ రామకృష్ణ



**విస్సన్నపేట జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో అనుభవజ్ఞులైన మేధావుల సలహాలతో సురక్ష కమిటీ ని ఎస్ ఐ రామకృష్ణ ఏర్పాటు చేయడం జరిగింది. క్రైమ్ రేట్ తగ్గేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో కల్పించేందుకు వేయవలసిన అడుగులు గంజాయి నాటు సారా జూదం కోడిపందాలు నిర్మూలన తదితర అంశాలపై సలహాలు ఇచ్చేందుకు గ్రామ పెద్దల సహాయ సహకారాలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో ఎన్టి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య ప్రముఖులు ఎన్ ఎన్ వి గిరిధర్, కుక్కడపు వెంకటరత్నం హనుమాన్ లడ్డు, గంటయ్య బాజీ బాబా శ్రీ సిద్ధార్థ కాజా శ్రీనివాసరావు, వికాస్ నాగిరెడ్డి గవర్నమెంట్ హాస్పటల్ ల్యాబ్ సీనియర్ టెక్నీషియన్ రవికుమార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడు రెడ్డి చిన లక్ష్మయ్య మరణం తీరని లోటు -చింతల వెంకట శివ అప్పారావు



**హనుమాన్ జంక్షన్, జనవరి 29 (వార్తాప్రభ)**బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు రెడ్డి చిన లక్ష్మయ్య (రెడ్డి పిచ్చెయ్య) బుదవారం స్వగ్రామం కానుమోలు గ్రామంలో పరమపదించారు .101 సంవత్సరాలు నిండిన కానుమోలు గ్రామానికి సీనియర్ సిటిజన్ వీరు ఒక్కరే.శతధిక ధన్యులు రెడ్డి పిచ్చెయ్య కి గ్రామస్తులు బంధువులు నివాళులర్పించారు. రెడ్డి పిచ్చయ్య కు నలుగురు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు. వీరి బంధువు రాజకీయ వేత్త సంఘ సేవకులు చింతల వెంకట శివ అప్పారావు తెలియజేశారు.

# పెట్టుబడుల గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదు

- లులూ, అదానీ డేటా సెంటర్‌ను జగన్ రెడ్డి తరిమేశారు
- వేల కోట్ల ఆదాయం కల్పించే అమర రాజా బ్యాటరీస్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగారు
- రోజా, అమర్నాథ్, అంబటి లాంటివారు కూడా పెట్టుబడులపై మాట్లాడడం హాస్యాస్పదం
- కూటమి అధికారంలోకి రాగానే విశాఖ కేంద్రంగా ప్రధాని రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు వెళ్తున్నాం
- జగన్ అండ్ కో ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోలేరన్న మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలిపట్నం జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**ఐదేళ్ల పాలనలో పైసా పెట్టుబడి తీసుకురాకపోగా, ఉన్న పరిశ్రమల్ని తరిమికొట్టిన జగన్ రెడ్డి అండ్ కో పెట్టుబడుల గురించి, ముఖ్యమంత్రి గారి దావోస్ పర్యటన గురించి మాట్లాడడం హాస్యాస్పదమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విభజిత రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే ప్రయత్నంలో భాగంగా నాడు చంద్రబాబు గారు కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగి పెట్టుబడులు తీసుకొచ్చారు. విశాఖ కేంద్రంగా మూడు సార్లు పెట్టుబడిదారుల సదస్సులు నిర్వహించారు. అదానీ డేటా సెంటర్, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి రప్పించారు. వాటిని జగన్ రెడ్డి కుట్రపూరితంగా తరిమేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజకీయ కుట్రతో.. రాష్ట్రానికి వేల కోట్ల ఆదాయం సమకూర్చే అమరరాజా బ్యాటరీస్‌ను తరిమేస్తే తెలంగాణలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టడం వాస్తవం కాదా అని నిలదీశారు. చంద్రబాబు కష్టంతో కియా కార్ల పరిశ్రమ అనంతపురంలో ఏర్పాటు చేశారు. కానీ అనుబంధ సంస్థల్ని తరిమేస్తే తెలంగాణ, కర్ణాటకలో ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.

**పెట్టుబడుల్ని తరిమినోళ్లు పెట్టుబడ్ గురించి మాట్లాడడమా?** ఏపీఐఐసీ ఛైర్మన్ గా, పర్యాటక శాఖ మంత్రిగా పని చేసిన రోజా ఎప్పుడు ఎక్కడ ఎలా కమిషన్లు దండుకోవాలా అని ఆలోచించారే తప్ప.. ఏ రోజైనా ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? పర్యాటక రంగ అభివృద్ధికి ఒక్కరోజైనా చర్యలు తీసుకున్నారా? కోడి గుడ్డు పెట్టింది, పొదగాలి అని మాట్లాడే అమర్నాథ్ కూడా పెట్టుబడుల గురించి మాట్లాడుతున్నారు. దావోస్‌లో చలిగా ఉంది, జలుబు చేస్తుంది, జ్వరం వస్తుందని డ్రామాలాడారు. అలాంటి వారికి పెట్టుబడుల గురించి ప్రశ్నించే అర్హత ఉందా అని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. గత ఐదు సంవత్సరాల్లో ఒక్క పెట్టుబడి సదస్సుకు హాజరవలేదు, అయిన వాటి వివరాలు కూడా బయటపెట్టలేదు. కానీ నేడు పెట్టుబడులకు సంబంధించి ఎప్పుడు ఏ సంస్థతో చర్చించామనే వివరాలన్న ప్రజలకు స్పష్టంగా చెబుతున్నాం. అయినా జగన్ రెడ్డి లండన్‌లో కూర్చుని ఏపీలో కుళ్లు రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటు అని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.

**ఎన్నికల హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తాం** సంక్షేమ కార్యక్రమాలకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నాం. అధికారంలోకి రాగానే పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా రూ.4 వేలకు పెంచాం. ఏటా రూ.33 వేల కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. జూన్ నుండి తల్లికి వందనం ప్రారంభిస్తున్నాం. ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బిల్లులు జగన్ రెడ్డి ఎగ్గొడితే వాటిని అధికారంలోకి రాగానే క్లియర్ చేశాం. రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సాయం అందిస్తున్నాం. జూనియర్ కాలేజీల్లో జగన్ రెడ్డి నిలిపివేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాం. గ్యాస్ సిలిండర్లు అమలు చేస్తున్నం, తల్లికి వందనం జూన్ నుండి ప్రారంభించబోతున్నాం. ఇప్పటికే 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. త్వరలోనే అన్నదాత పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు మార్గదర్శకాలు రూపొందించాం. ఉపాధి కల్పనకు వీలుగా విద్యా విధానం మార్చాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శ్రమిస్తున్నారు. దేశానికి మార్గదర్శకంగా ఏపీ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రచిస్తున్నాం. జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని పనుల్ని ఆరు నెలల్లోనే చేసి చూపిస్తున్నాం. ఆరు నెలల్లోనే 70 శాతానికి పైగా రోడ్లన్నీ బాగు చేశాం. కొత్త రోడ్లను వేశాం. వచ్చే ఆరు నెలల్లో గుంతలు లేని రోడ్లను సాకారం చేస్తాం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. దాన్ని చూసి ఓర్వలేకనే దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అండ్ కో ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని గుర్తుంచుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

**తెలుగువారికి పద్మ అవార్డులు హర్షణీయం :**పద్మ అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వడంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఉప రాష్ట్రపతి నందమూరి బాలకృష్ణ, దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ, కె.ఎల్.కృష్ణ, మాడుగుల నాగ ఫణి శర్మ లాంటి వారికి పద్మ అవార్డులు ప్రకటించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గగుడి అభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్..

**మాస్టర్ ప్లాన్ లో పొందు పర్చాల్సిన అంశాలపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష..**



**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి అభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్షించారు. తాడిగడప లోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గగుడి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్ లు, మరియు టెక్నికల్ టీం తో ఎమ్మెల్యే బుధవారం సమీక్ష నిర్వహించారు ... భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి , భవిష్యత్తులో ఎంతమంది భక్తులు వచ్చినా అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు రాకుండా ఉండటానికి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై అధికారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు.. గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో పొందుపరచవలసిన అంశాలను అధికారులు ఎమ్మెల్యే సుజనా చౌదరి వివరించారు.. భక్తులకు మెరుగైన వసతులను, సౌకర్యాలను కల్పించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.. అందుకు సంబంధించిన కొన్ని సూచనలను ఎమ్మెల్యే సూచించారు.. గతంలో పెట్టిన అంశాలతో పాటు మరికొన్ని అంశాలను పొందు పర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు..కార్యక్రమంలో దుర్గగుడి ఈ ఈ లు టి వైకుంఠరావు, కె వి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ శ్రీ రమేష్, శ్రీనివాస్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు కష్టపడి అన్ని రంగాల్లో గుర్తింపు సాధించాలి...

**- అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్**

**గ్రంధాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్ ను సన్మానించిన యాదవ సంఘం**





**షాద్ నగర్, జనవరి 29 (వార్తాప్రభ ప్రతినిధి)**యాదవులు ఐక్యతతో ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో గుర్తింపు సాధించాలని అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ కోరారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంధాలయ కమిటీ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నికైన నక్క బాలరాజ్ యాదవ్ ను ఆయన అభినందిస్తూ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రంధాలయ కమిటీ వైస్ చైర్మన్ బాలరాజ్ యాదవ్ ను ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ గారు మాట్లాడుతూ యాదవులు ఐక్యతతో అన్ని రంగాల్లో ముందుండాలని, కష్టపడి పనిచేసి ఉన్నత పదవులు చేపట్టాలని సూచించారు. యాదవులు కృషి పట్టుదలతో విజయం సాధించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ దన్నాడ వెంకటయ్య యాదవ్, చీపిరి రాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు ధన్నాడ జంగయ్య యాదవ్, నందిగామ మండల అధ్యక్షుడు తుమ్మల జగన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షుడు దావాజీ శ్రీనివాస్ యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షు బుయ్యని రవి యాదవ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోని మల్లేష్ యాదవ్, చౌదరిగుడ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, జర్నలిస్ట్ దొంద్ర ప్రవీణ్ యాదవ్, యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్, భువనగిరి రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజా సమస్యల పరిష్కరిస్తాం

**-శాసనసభ్యులు అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి 29 (వార్తాప్రభ):**హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కాలనీ లో పాదయాత్ర చేసిన పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా యూత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో సీసీ రోడ్లు వేయాలని,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని,ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ యూత్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని,యూత్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,సీసీ రోడ్ల ను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాపై ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని తెరిపించాలి

**- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కు బీజేపీ నేతల వినతి**



**ఇబ్రహీంపట్నం, జనవరి 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి ఖిల్లాపై దూరదర్శన్ అధికారులు మూసివేసిన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని తక్షణమే తెరిపించాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మితమైన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని దూరదర్శన్ అధికారులు మూసివేసి అడ్డంగా గోడ నిర్మించి కనపడకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి ఎవరినీ వెళ్లనీయకుండా తాళాలు వేసి సెక్యూరిటీని కాపలాగా పెట్టారని చెప్పారు. దీనిపై గతంలో హైందవ సంఘాలు ధర్నాలు చేశాయని, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. అయినా ఒంటెత్తు పోకడలు పోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా దేవాలయాన్ని తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి,బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, బీజేపీ నాయకులు పయ్యావుల రాము, విజయవాడ రూరల్ మండల నాయకులు కుమార్, రాజేంద్ర కుమార్, కృష్ణకుమారి, భవాని, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూలు బస్సు, పిల్లల భద్రత డిస్మిస్

**● బడి బస్సులు భద్రమేనా...? ● వెనక అద్దం లేక ముసుకుతో బస్సు నడుపుతున్న ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యం నిర్వాకం ● ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం నిర్లక్ష్యం ● విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ● పట్టించుకోని అధికారులు**

**తొర్రూరు :జనవరి 29 (వార్తా ప్రభ)**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు బస్సుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న వారు విద్యార్థుల భద్రతను మాత్రం గాలికొదిలేస్తున్నారు. ఏటా పాఠశాలలు పునఃప్రారంభమయ్యే సమయానికి వాహనాల అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సిన వారు ఆ విషయాన్ని అసలు పట్టించుకోవడం లేదు. కొన్ని పాఠశాలల యాజమాన్యం కండిషన్‌లో లేని పాత బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంలో స్కూల్ యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు వారి పాఠశాల బస్సుల్లో వచ్చిపోతుంటారు. ఇందుకు ఏడాదికి రూ.8 నుండి10వేల బస్సు ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం మూలంగా అటు పిల్లల తల్లిదండ్రులు ఇటు పిల్లలు అభద్రత భావంతో ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు ఏడాదికి ఒకసారి బస్సున్ అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సి వుంటుంది. ఆతర్వాతనే రోడ్లమీద తిప్పాలి.కానీ తొర్రూరు లోని అర్యబట్ట స్కూల్ బస్సు వెనుక భాగంలో ఉండే అందం పగిలి చాలారోజుల గడుస్తున్న కూడా ఇప్పటి వరకు అందం వేయించకుండ ఒక పరుధ కట్టి నడిపిస్తున్నారు.దీనితో పిల్లల తల్లి తండ్రులు, ఎప్పుడు ఏ ప్రమాదం వారి పిల్లలకు వాటిల్లుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లలు చిన్న పిల్లలు ఉన్నారు తెలిసి తెలియని వయస్సు వున్న పిల్లలు ను బస్స్ లో పంపుతున్నాము ఒకవేళ పిల్లలు అడుతు పడుతూ బస్స్ నుండి బయటకి చూసే క్రమములో బస్స్ లో నుండి జారీ కిందపడితే మా పిల్లల ప్రాణాలకి బాధ్యులు ఎవరు అని పిల్లల తల్లితండ్రులు తీవ్ర బయందోళనకు గురౌతున్నారు. ఈ విషయంపై జిల్లా విద్య ఉన్నత అధికారులు స్కూల్ యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోని పిల్లలకు భద్రత కల్పించాలని పిల్లల తల్లితండ్రులు కోరారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**స్కూల్ యాజమాన్యలు డ్రైవర్ ఫిట్‌నెసను కూడా చూడాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం డ్రైవర్‌కు 50 ఏళ్ల పైబడి వయస్సు ఉండకూడదు. కంటిచూపు సరిగా ఉందా, లేదా అనేది పరీక్ష చేయాలి. ఆరునెలలకు ఒకసారి డ్రైవర్‌కు అన్ని వైద్య పరీక్షలు చేయించాలి. ఆ రిపోర్టులను ఆర్టీఏ అధికారులు చూపించాల్సి ఉంటుంది కానీ అలాంటిదేమీ జరగడం లేదు అని పిల్లల తల్లితండ్రులు చెప్పుకొస్తున్నారు.

**స్కూల్ బస్సులో పాటించాల్సిన జాగ్రత్తలు ఇవీ..**ప్రతి బస్సు వెనుక, ఎడమవైపు విద్యా సంస్థ పేరు, పూర్తి చిరునామా,సెల్‌ఫోన్ నెంబర్ అందరికీ కనిపించేలా కచ్చితంగా రాయాలి,బస్సుకు అత్యవసర ద్వారం తప్పని సరిగా ఉండాలి, దానిపై ఆ విషయాన్ని స్పష్టంగా



రాయాలి,డ్రైవర్‌కు లైసెన్స్‌తోపాటు కనీసం ఐదేళ్లు బస్సు నడిపిన అనుభవం ఉండాలి. వయసు 50 సంవత్సరాలకు మించి ఉండకూడదు. ఎప్పటికప్పుడు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని గమనించాలి,బస్సులో ఒక సహాయకుడికి విధిగా నియమించాలి,బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పూర్తి వివరాలు ఉండాలి,అగ్నిప్రమాద నివారణ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి,కిటికీలకు అద్దాలను ఏర్పాటు చేయాలి,పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదు.

# 8 నెలలలోనే చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

**ఇది ప్రజలను మోసం చేయడం కదా?**

**-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ జనవరి 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేమని చేతులెత్తేయడం ప్రజలను మోసం చేయడం కాదా..? అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రశ్నించారు. హామీల అమలు సాధ్యం కాదన్న చంద్రబాబు వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. బాబు ప్రకటనలో మోసం, దగా, వంచన స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. 2019లో ఇలాగే రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అన్నదాతలను మోసగించారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లోనూ ఏపీ శ్రీలంక అయిపోయిందని ఓ వైపు గోబెల్స్ ప్రచారం చేస్తూనే.. మరోవైపు సూపర్ సిక్స్ ఇస్తామని గొంతు చించుకున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలిస్తామని నమ్మబలికి.. ఈ 8 నెలల కాలంలో ప్రజల జీవన స్థితిగతులను కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. గద్దెనెక్కిన దగ్గర నుంచి వైఎస్ జగన్ పై బురద జల్లడమే బాబు పనిగా పెట్టుకున్నారని.. జీడీపీ 15 శాతం కంటే ఎక్కువ ఉంటేనే సంక్షేమం ఇస్తామని చెప్పడం కాడి కిందకు దించేయటం కాదా..? సమాధానం చెప్పాలన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకు ఏపీ ఆర్థిక పరిస్థితి ఎన్నికల ముందు తెలియదా..? అని సూటిగా ప్రశ్నించారు.

**వైఎస్ జగన్ హయాంలో..**2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఖజానాలో రూ.100 కోట్లు మాత్రమే ఉన్నప్పటికీ హామీల అమలులో ఏనాడూ వెనకడుగు వేయలేదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఆయన ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ప్రజల జీవితాలలో వెలుగు నింపారన్నారు. 2016 డిసెంబర్ నాటికి ఏపీలో 11.77 శాతం ఉన్న పేదరికం.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6.06 శాతానికి తగ్గిందని గుర్తుచేశారు. జనాభాలో 10 శాతం లోపే పేదలు ఉండాలన్న లక్ష్యాన్ని నవరత్నాల పథకాల రూపంలో గత ప్రభుత్వం సాధించిందన్నారు. కోవిడ్ సమయంలోనూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను ప్రజలకు అందజేశారని.. ఐదేళ్లలో డీబీటీ, నాన్-డీబీటీ ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు అక్షరాల రూ.2,83,866 కోట్ల మేలు చేకూర్చినట్లు వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో అక్షరాల రూ. 402.46 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 34,300 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 118 కోట్ల 61 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 44,370 మందికి రూ. 26 కోట్ల 25 లక్షలు., వైఎస్సార్ చేయూత ద్వారా 10,654 మందికి రూ. 58 కోట్ల 99 లక్షలు., అమ్మఒడి పథకం ద్వారా 28,834 మంది తల్లులకు రూ. 118 కోట్ల 98 లక్షలు., వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 2,088 మందికి రూ. 21 కోట్ల 24 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 2,593 మందికి రూ. 6 కోట్ల 81 లక్షలు నేరుగా ఆడపడుచుల ఖాతాలలో జమ చేసినట్లు వివరించారు. మహిళలకు ఆర్థిక చేయూతనందించడం ద్వారా కేవలం ఐదేళ్ల కాలంలోనే పేదరికంపై ఈ ప్రభుత్వం విజయం సాధించిందని తెలియజేశారు. ఇచ్చిన మాట తప్పడం చంద్రబాబు నైజమని మల్లాది విష్ణు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. తల్లికి వందనం 15 వేలు ఇవ్వకుండా నిలువునా మోసగించారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ ఇస్తామని 54 లక్షల మంది రైతులను., ఆడబిడ్డ నిధి పథకం పేరుతో కోటి 80 లక్షల మంది మహిళలను., నిరుద్యోగ భృతి పేరుతో కోటి మంది యువతను బాబు వంచించారన్నారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు కాదా..? అని ప్రశ్నించారు. పైగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రం అప్పుల పాలైందని చెప్పుకోవడం దివాళకోరుతనమన్నారు. ఈ 8 నెలల కాలంలో తెచ్చిన లక్ష కోట్లకు పైగా అప్పు సొమ్మును ఏంచేశారని.. నీతి ఆయోగ్ గణాంకాలకు ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు. ఏపీ చరిత్రలో ఇంత తక్కువ కాలంలో వ్యతిరేకత ఎదుర్కొన్న ప్రభుత్వాన్ని చూడలేదని.. చంద్రబాబు చేస్తున్న మోసాలను ఒక్కొక్కటిగా రాష్ట్ర ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. 8 నెలలుగా మోసం, అవినీతి, వంచన, దోపిడీ, దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు త్వరలోనే రాబోతున్నాయని స్పష్టం చేశారు.

# గుడివాడ గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు పైడిమర్రి మాల్యాద్రి.



**మండవల్లి జనవరి 29 (వార్త ప్రభ)** ఏలూరు జిల్లా. కైకలూరు నియోజకవర్గం.మండవల్లి మండలం.మండవల్లి గ్రామ వాస్తవ్యులు గుడివాడ గణేష్ తండ్రి,గుడివాడ శ్రీరామ గాంధీ అకాల మరణానికి చింతిస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,గణేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం తెలియజేసిన,రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ పైడిమర్రి శ్యామల మాల్యాద్రి,కైకలూరు పట్టణ అధ్యక్షుడు మైనారిటీ సెల్ జానీ, బూత్ కన్వీనర్ గడిదేసి విజయ్ కుమార్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేటేటి కుసుమంబ చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి జనవరి 29 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు కలిదిండి మండలం,కాళ్లపాలెం లో పేటేటి చలపతి మాతృమూర్తి పేటేటి కుసుమాంబ ఇటీవల స్వర్గస్తులు కాగా వారి స్వగృహమునకు వెళ్లి వారి చిత్ర పటమునకు పూల మాల వేసి,ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో పాటు ఎంపీటీసీ సభ్యులు పేటేటి రామకృష్ణ ,పేటేటి రాంపండు, సోమిశెట్టి రాంబాబు, పేటేటి సత్యనారాయణ,పెరుగు శ్రీనివాస్, పేటేటి నాగరాజు, పేటేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ ద్వారా హెల్మెట్ వినియోగం పై అవగాహన



**కంకిపాడు,జనవరి 29 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు, గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ఎస్.ఐ సందీప్, అడిషనల్ ఎస్.ఐ తాతాచార్యులు, ఉయ్యూరు రూరల్ ఎస్.ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో కంకిపాడు సెంటర్ నుండి అయ్యాన ఫంక్షన్ హాల్ వరకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను, ట్రాఫిక్ నియమాలను,పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. వాహనదారుల జీవితాలను రక్షించడం హెల్మెట్ కీలక పాత్ర నిర్వహిస్తుందని హెల్మెట్ తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలి - ఆర్టీవో ఎం పద్మావతి



**నందిగామ,జనవరి 29 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుండే రహదారి భద్రత నియమాలు తెలుసుకోవాలని ఆర్ టి ఎం పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అనసాగరం మండల ప్రజా పరిషత్ హై స్కూల్ నందు మరియు స్థానిక కాకతీయ అపోలో స్కూల్ విద్యార్థులకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్ టి ఓ అధికారులు రహదారి భద్రతపై క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో పద్మావతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కటం,దిగటం చేయాలని పద్మావతి సూచించారు. రహదారులు నీడనిచ్చే పచ్చటి చెట్లతో మెరిసిపోవాలి గాని నెత్తురోడకూడదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారిణి ఎం పూర్ణిమ,కార్యాలయ పరిపాలన అధికారి బి ఎస్ కే ప్రభాకర లింగం, జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, కాకతీయ అపోలో స్కూల్ ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ ,అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ సీనియర్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామారావు,విద్యార్థులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరం ప్రారంభం



**మచిలీపట్నం,జనవరి 29 (వార్తాప్రభ) :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్టణం మండలం లోని కానూరు పంచాయితీలో వన్నారు హైస్కూల్,గణపాబత్తుల కానూరు రైతు భరోసా కేంద్రం లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో పశువైద్య సిబిరం బుధవారం నిర్వహించారు . 50 దూడలకు నట్టల నివారణ మందు , 100 గేదెలకు డీవార్మింగ్ , 4 కృత్రిమ గర్భధారణలు ,30 తీరుబొల్లు, 25 సామాన్య పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు దివి మహేష్ పశువైద్య డాక్టర్ దీపక్ డానియెల్ , ఎస్ వి వి రామారావు , ఎం వీరబాబు , గ్లోరి,రంజిత ,ఈశ్వరమ్మ , శ్రీనివాసరావు , గోపాలమిత్ర రాఘవ , పీత రాము , బొమ్మిడి పెద ఏడుకొండలు,గోపు వెంకటరమణ, ఈవన ప్రభాకరరావు , చిటికినేటి సీతారామయ్య , చిటికినేటి బసవరావు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు సన్మానం



**గన్నవరం, జనవరి 29 (వార్తాప్రభ) :** జిల్లా ఉపాధి కల్పన ఉత్తమ అధికారిగా రెండోసారి అవార్డు పొందిన దేవరపల్లి విక్టర్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులుగా ఉత్తమ అవార్డు పొందిన ఎలీషా దేవ సహాయం లను ఎంఎఫ్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. విభిన్న రంగాల్లో వారిద్దరూ చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి జిల్లాస్థాయిలో అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం అని ఎం.ఇ. ఎఫ్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు అన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు సమాజ సేవలకు పునరంకితం అయిన వారినే అవార్డులు వరిస్తాయని పేర్కొన్నారు. విక్టర్ బాబు, ఎలిషాలు మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మందా వేణుబాబు, మండల ఇన్చార్జి కోటా కృష్ణ మోహన్, తిరివీధి కృష్ణ బాబు, పులపాక ఏసురత్నం పాల్గొన్నారు.

# క్విజ్ పోటీ లో ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**జి.కొండూరు,జనవరి 29 (వార్తాప్రభ) :** విజయవాడ బిషప్ అజరయ్య గర్ల్స్ హైస్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీ లలో ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామం లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఇంపార్టెన్స్ ఆఫ్ యానిమల్ వెల్ఫేర్ (Importance of Animal welfare) టాపిక్ పై జరిగిన వ్యాసరచన పోటీ జరగగా, క్విజ్ పోటీలో ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ విద్యార్థిని రూప మాధురి (9వ తరగతి), వ్యాసరచన పోటీ లో హర్షవర్ధన్ (9వ తరగతి )ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరావు గురువారం తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీ శ చేతులు మీదుగా విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రం అందజేసినట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను, గైడ్ టీచర్ భూలక్ష్మి లను అభినందించారు.

# జిల్లా స్థాయి ఆటల పోటీలకు నరసాపురం వేదికగా గ్రీన్ సిగ్నల్





**విస్సన్నపేట,జనవరి 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో వైభవ్ జ్యుయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు హై స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సాపురం గ్రామంలో రాబోయే విద్యా సంవత్సరంలో విజయ వాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆశీస్సులతో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నామన్నారు, నరసాపురంలో అత్యున్నత విద్యాప్ర మాణాల పెంపుదలకి ఊరు కోసం తన వంతు ఎనీ టైం అందుబాటులో ఉంటానన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శోభాలత విస్సన్నపేట జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ పోలీస్ విద్య శాఖల అధికారులకు ఘన సన్మానాలు

● ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు





**విస్సన్నపేట,జనవరి 29 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ స్థాయిలో చెరువు సంఘం ఎన్నికలలోనూ రిపబ్లిక్ డే విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రభుత్వ పరంగా అవార్డులు అందించటం సంతోషకరమని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు కోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మీడియా సమావేశంలో తెలియజేశారు. అవార్డు సాధించిన వారిని మనం గౌరవించుకోవటం మన తెలుగింటి సాంప్రదాయమని అవార్డు సాధించిన వారిలో అత్యధికులు మహిళలే ఉండటం శుభ పరిణామం అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుని మాధవి కి పట్టు శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. విసన్నపేట మండలం రెవెన్యూ అధికారిణి కే లక్ష్మీ కళ్యాణి గత నీటి సంఘం ఎన్నికల సమయంలో అత్యద్భుత ప్రతిభను కనబరిచి ఎన్నికల శాంతియుతంగా జరిగేందుకు పథక రచన చేసినందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా 23 మంది ఎమ్మార్వోలు అవార్డులు సాధించగా ఎన్టీఆర్ జిల్లాస్థాయిలో ఒకే ఒక్క విస్సన్నపేట మండలం ఎమ్మార్వో కె లక్ష్మీ కళ్యాణి సాధించటం గర్వకారణం అని చెప్పారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్ ఐ రామకృష్ణ, పిసి శివ నారాయణ మండల రెవెన్యూ పరిధిలో సివిల్ సప్లై డిటి శివ నాగరాజు, ఆర్ఐ సుజాత నరసాపురం ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం డి బి శ్యామల ఎండివి శ్యామల లకు విడివిడిగా ఒకే రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టు శాలవాలతో సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మాన సత్కారాలు నిర్వహించారు.

# ఏప్రియల్ 1వ తేదీ నుండి భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలి




**కంకిపాడు,జనవరి 29 (వార్తాప్రభ) :** ప్రతీ సంవత్సరం ఆర్థిక సంవత్సరం మొదలయ్యే ఏప్రియల్ నెల, 1వ తేదీని ప్రామాణికంగా తీసుకొని, భూముల విలువల సవరణలు అమలులోకి వచ్చేలా కార్యాచరణ చేపట్టడం ద్వారా సామాన్య ప్రజలు కూడా తమ స్థిరాస్తుల కొనుగోలు అమ్మకాల విషయంలో ఓ సుస్థిరమైన ప్రభుత్వ విధానానికి అలవాటు పడటం ద్వారా, తమ పెట్టుబడి నిర్ణయాలపై మరింత స్పష్టత కలిగి ఉండటానికి దోహదం చేస్తుందని కంకిపాడుకు చెందిన సోషల్ వర్కర్, మండల టీడీపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ త్వరలో భూముల రిజిస్ట్రేషన్ల విలువలు సవరిస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై స్పందిస్తూ, ప్రతీ ఏటా ఏప్రియల్ నెల, 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోవడం ద్వారా స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరిన ఆదాయాన్ని క్రితం ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూసుకొని, తరువాత ఆర్థిక సంవత్సరంలో సమకూరనున్న ఆదాయంపై సహేతుక అంచనాలతో మరింత స్పష్టతతో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించడానికి ఆర్థిక శాఖకు కూడా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లి నారా చంద్రబాబునాయుడుకి లేఖ వ్రాసినట్లు తెలిపారు. నరసరావుపేట పరిధిలో ప్రస్తుతం ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఎకరా 1కి కోటి రూపాయలుగా ఉన్న ధరను రూ.20.00 లక్షలుకు తగ్గిస్తున్నట్లుగానూ, ఇదే తరహాలో వివిధ సంస్థలు, రూపాల్లో అందుతున్న సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని, భూముల విలువలు ఎక్కువగా ఉన్న చోట్ల తగ్గిస్తున్నట్లు, గ్రోత్ కారిడార్స్ ఆధారంగా కొత్త మార్కెట్ విలువలను సహేతుకంగా ఖరారు చేస్తున్నట్లు రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ల శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ ప్రకటించడంపై హర్షం వెలిబుచ్చుతూ, చాలా గ్రామాల్లో మార్కెట్ ధరలతో పొంతన లేకుండా, అసంబద్ధంగా గతంలో పెంచిన రిజిస్ట్రేషన్ల విలువలను సవరించాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో మొదటి సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం





**మైలవరం,జనవరి 29 (వార్తాప్రభ) :** డాక్టర్ ఎల్.హెచ్.ఆర్ లెక్చర్ సిరీస్ -1 లో భాగంగా "ఫౌండేషన్స్ ఆఫ్ ఎన్షియంట్ ఇండియన్ ఫిజిక్స్ అండ్ ఇట్స్ లెగసీ ఇన్ మోడరన్ సైన్స్" పేరుతో స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సర్టిఫికేట్ కోర్సు ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT) సభ్యుడు యు.లక్ష్మణ్ సూరి విచ్చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి అధ్యక్షతన షానన్ యొక్క డిజిటల్ తరగతి గదిలో జరిగిన సభలో లక్ష్మణ్ సూరి మాట్లాడుతూ ఈ కోర్సు పురాతన ఇండియన్ శాస్త్రీయ జ్ఞానం మరియు సమకాలీన భౌతిక శాస్త్రం మధ్య అంతరాన్ని తగ్గించడానికి తోడ్పడుతుం దని అన్నారు. ప్రిన్సిపాల్ రవి మాట్లాడు తూ తమ కళాశాల ఇటువంటి కార్యక్రమాల ద్వారా భారత ప్రాచీన విజ్ఞాన అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ ఉందని, విద్యార్థులలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని వివరించారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి వి.ఉమా లక్ష్మి కార్యక్రమానికి కన్వీనర్‌గా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ పి.రంగా రావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ బి.సుభాషిణి, కంప్యూటర్ విభాగాధిపతి డా.ఎన్. వెంకటాద్రి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా. జె.రాముడు, విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ సంఘం నాయకులకు అభినందన వెల్లువ..





**హైదరాబాద్, జనవరి 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర స్థానిక వెంకటేశ్వర ఖాది బట్టల షాప్ ప్రొప్రైటర్,తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమన్న యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లకిడికాపూల్ సెంటర్లో శ్రీ వెంకటేశ్వర ఖాది బట్టల షాపు ఓపెనింగ్ కి వచ్చిన ముఖ్య నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎస్ మహేంద్ర నాథ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర సలహాదారు బేరి రామచంద్ర యాదవ్ లను మర్యాదపూర్వకంగా పూలమాలలు వేసి శాలువాతో సర్పంచుల పంచాయితీ రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకుల పెంపక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు మంచాల రవీందర్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, కరీంనగర్ జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దసరావు సత్యనారాయణ యాదవ్, కరీంనగర్ యాదవ సంఘం ఉపాధ్యక్షులు కాల్వ మల్లేశం యాదవ్, జిల్లా నాయకులు బాష వేణి మల్లేష్ యాదవ్, సాయన్న, ఏ శంకర్, లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సూర్య కుమార్ కు మహాత్మా గాంధీ స్మారక పురస్కారం



**పోడూరు,జనవరి 29 (వార్తాప్రభ) :** భీమవరం పెద అమిరం లోని మహాత్మా గాంధీ మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ ప్రాంగణంలో జిల్లా సర్వోదయ మండలి, ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి, మానవత సంస్థల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 'గాంధేయం - మార్గదర్శకం' కవిత పోటీలో విజేతలైన కవులచే కవితా గోష్టి ని నిర్వహించారు. విజేతలలో ఒకరైన పోడూరు మండలం, చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ ఈ సందర్భముగా 'హృదయ విజేత' అనే కవితను ఆలపించి, తోటి కవుల ప్రశంసలను పొందారు. సభకి విశిష్ట అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.ఎం. ఆర్. రాజు, జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద రాజు, మానవత సభ్యులు సమిష్టిగా సూర్య కుమార్ ని ఘనంగా సత్కరించి, అభినందించారు.

# కమిషనర్ ను అభినందించిన ఎమ్మెల్యే



**నందిగామ,జనవరి 29 (వార్తాప్రభ) :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్న మునిసిపల్ కమిషనర్ ఈవి రమణబాబు భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న మునిసిపల్ కమిషనర్ రమణ బాబును సౌమ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ,మాజీ పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకటరమణ, కామసాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ను సన్మానించిన పారేపల్లి సాయిబాబు




**నందిగామ,జనవరి 29 (వార్తాప్రభ) :** వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ తాసిల్దారుగా, మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న తహసిల్దారు నూతక్కి సురేష్ బాబు అభినందనీయులని రెడ్ క్రాస్ చైర్మన్ పారేపల్లి సాయిబాబు అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ తాసిల్దారుగా ఎంపికై జిల్లా కలెక్టర్ లక్ష్మీశా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మార్వో సురేష్ బాబును రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి పటాపంచల రామారావు, కోశాధికారి గంటా విజయ్ కుమార్,రెవెన్యూ అధికారిణి రేణు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పాలకేంద్రం భీమా చెక్కు అందజేత



**పెడన,జనవరి 29 (వార్తాప్రభ) :** విజయ డైరీ లో లబ్ధిదారునికి ఇన్సూరెన్స్ అందజేసిన అర్జ నగేష్, పోతన స్వామి నాయుడు. గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఈడే కృష్ణకుమారి పాల కేంద్రం లో పాలు పోస్తుండడంతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండడంతో నామిని అయిన ఆమె భర్త ఈడే సాంబయ్యకు ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు చెక్కును, జిల్లాపాల సంగం డైరెక్టర్ అర్జా వెంకట నగేష్, డి సి చైర్మన్ పోతన లక్ష్మి నరసింహ స్వామి బుధవారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులందరూ విజయ డైరీలో పాలు పోసి డైరీ వారు i అందించే సౌకర్యాలు xn సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపి , బత్తిన వీరబాబు కూనప రెడ్డి పాండురంగారావు బొర్రా శ్రీను పూల నాగరాజు విజయ డైరీ లబ్ధిదారులు పాల్గొన్నారు

# పోలీసింగ్‌ని బలోపేతం చేసేందుకు స్టేషన్ పరిధిలో సురక్ష కమిటీల ఏర్పాటు

● సురక్ష పోలీసింగ్- అణగారిన వర్గాల భద్రతపై ప్రత్యేక దృష్టి - సీ.ఐ.వెంకటేశ్వరరావు



**పెనుగంచిప్రోలు,జనవరి 29 (వార్తాప్రభ) :** అణగారిన వర్గాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిచేందుకు సురక్ష కమిటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మన గౌరవం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన ల మేరకు ఈ సురక్ష కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగింది అన్ని జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. స్థానిక నూతలపాటి కన్వెన్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన సురక్ష కమిటీతో స్థానిక ఎస్ ఐ, అర్జున్ అధ్యక్ష తన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ముఖ్య అధితి గా జగ్గయ్యపేట సి ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసింగ్‌లో ప్రజలను భాగస్వాములను చేస్తూ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించి సమాజంలోని వివిధ వర్గాల ప్రతినిధులతో ప్రతి స్టేషన్ పరిధిలో సురక్ష కమిటీలు ఏర్పాటు చేశామన్నారు, ప్రతి స్టేషన్ పరిధిలో పోలీసులు, ప్రజల మధ్య మరింత మెరుగైన సమన్వయం కోసం సురక్ష కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఒక ఉపాధ్యాయుడు, వైద్యుడు, ఎన్ఆర్ఐ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, ఔత్సాహిక పారిశ్రామికవేత్త, వర్తక సంఘాల నుంచి ఒకరు, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరు సహా మొత్తం 20 మంది సభ్యులు ఉంటారని. ఈ కమిటీలు సమాజంలోని అణగారిన వర్గాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించనున్నాయి. పౌరులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను గుర్తించి వాటిని మెరుగు పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించనున్నాయి. పోలీసింగ్ కార్యక్రమాల్లో సమాజ భాగస్వామ్యాన్ని పెంచడంలో కమిటీ సభ్యులు వారధులుగా వ్యవహరిస్తారు. ప్రజలకు పోలీసులు అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగ్గా అందించేందుకు సూచనలు తీసుకుంటామన్నారు. అలాగే గ్రామాలలో నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరా లు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు, వాసిరెడ్డి బెనర్జీ, తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్లు,నూతలపాటి, చెన్న కేశవరావు, అ త్తులూ రి, అచ్చుతా రావు,రీటైడ్ ఉపాధ్యాయులు ముల్లపాటి, ప్రసాద్ మాస్టారు, మండల స మైఖ్య అధ్యక్షురా లు, కర్ల, కోటేశ్వరి, డాక్టర్, కర్ల. కోటేశ్వరరావు,నీటి సంఘం అధ్యక్షులు కర్ల. నాగేశ్వరరావు, తెలుగు యువత నాయకులు, మాదినేని, వెంకట్రావు,నూతల పాటి, కృష్ణ,సురక్ష కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది, గ్రామానికి చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0

● వ్యాపార విస్తరణతో పాటు, నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అద్భుత అవకాశం ● ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న లెజెండరీ క్రికెటర్ జాంటీ రోడ్స్ కీనోట్ స్పీచ్ ● సదస్సులో పాల్గొననున్న 1500 మందికి పైగా వ్యాపారవేత్తలు ● వ్యాపార సంస్థల అధినేతల రౌండ్ టేబుల్ సమావేశాలు ● బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్




**విజయవాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** వ్యాపారులందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి, పరస్పర వాణిజ్య ప్రయోజనాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 నిర్వహిస్తున్నట్లు బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. నగరంలో ఓ హోటల్లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. లబ్బీపేట జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం నాడు కాన్క్లేవ్ జరుగుతుందని వెల్లడించారు. రెండు పర్యాయాలు నెట్వర్కింగ్ కాన్క్లేవ్ లను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు మరింత ఉత్సాహంతో నెట్వర్కింగ్ చెప్పారు. కాన్క్లేవ్ 3.0కు సిద్ధమయ్యామని వ్యాపార విస్తరణతో పాటు, నూతన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ సదస్సు అద్భుత అవకాశమని పేర్కొన్నారు. లెజెండరీ క్రికెటర్ జాంటీ రోడ్స్ కీనోట్ స్పీచ్ ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. గ్లోబల్ స్థాయిలో అవకాశాలను సృష్టించుకునేలా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తినింపేలా జాంటీ రోడ్స్ ప్రసంగం ఉంటుందని, అద్వితీయమైన ఫీల్డింగ్ నైపుణ్యంతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించుకున్న జాంటీ రోడ్స్ బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0లో పాల్గొననుండటం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0కు వ్యాపారవేత్తల నుంచి విశేష స్పందన లభిస్తోందని, 1500 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు సదస్సుకు హాజరయ్యేందుకు పేర్లను నమోదు చేసుకున్నారని ప్రకటించారు. సదస్సులో భాగంగా వాణిజ్య సంస్థల అధినేతలతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని, 8 గంటల పాటు జరిగే నెట్వర్కింగ్ కాన్క్లేవ్ నూతన వాణిజ్య అవకాశాల సృష్టికి, వ్యాపార వృద్ధికి అద్భుత వేదికగా నిలుస్తుందని చెప్పారు. సదస్సు అనంతరం కూడా, వ్యాపారవేత్తల మధ్య సంబంధాలు కొనసాగేలా అత్యాధునిక సాంకేతిక వ్యవస్థతో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. పరస్పర వాణిజ్య అవకాశాల అభివృద్ధికి బీఎన్ఐ వారధిగా కృషి చేస్తుందని జై దేశాయ్, విశాల్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని వ్యాపారవేత్తలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 బ్రోచర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 చైర్మన్ మేఘన ఆచంట, మెంటార్ నందూరి త్రినాథ్, కన్వీనర్ పి. యువ కిషోర్, ట్రెజరర్ మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో రైల్వే సమస్యలు పరిష్కరించండి - ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

● జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు,జనవరి 29 (వార్తాప్రభ) :** మైలవరం నియోజవర్గం లో రైల్వే శాఖకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో బుధవారం ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నియోజక వర్గానికి సంబంధించిన పలు సమస్యల ను ప్రస్తావించారు. రైల్వే గతిశక్తి బోర్డు మంజూరు చేసిన పూర్తి చేసిన ఫైళ్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ (ఎల్.సి) 140 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB) ,ఇదే మండలంలోని ఈలప్రోలు వద్ద ఎల్.సి 147 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB), విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు వద్ద ఎల్.సి నెంబరు 148 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి ం రోడ్ అండర్ బ్రిడ్జి (ROB+RUB), విజయవాడ రూరల్ మండలంలోనే గొల్లపూడి వద్ద ఎల్.సి నెంబరు 150 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మించాలని కోరారు. విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామ ప్రాంతంలో మూడు అదనపు ట్రాక్లు ఏర్పాటు చేయబడ్డా యనీ,దీని కారణంగా రెండు వైపులా ఉన్న కాలువలు పూర్తిగా మూసివేయబడ్డాయన్నారు.రైల్వే శాఖ ద్వారా రెండు వైపులా కొత్త డ్రైయిన్లు నిర్మించాల్సి ఉందని,అలాగే తాగునీటి పైపు లైన్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. పైపులైన్ల మరమ్మత్తుల పనులు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.రైలు నంబర్ 07755 డోర్నకల్ నుంచి విజయవాడ ప్యాసింజర్ ను కోవిడ్ సమయంలో నిలిపివేశారని తెలిపారు.వ్యవసాయ కార్మికులు ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి వ్యవసాయ పనులకు వెళ్లడానికి ప్రతిరోజూ ప్రయాణించే వారికి సౌకర్యం గా ఉండేలా ఈ ప్యాసింజర్ రైలు ను వెంటనే పునరుద్ధరించా లన్నారు.ఇది వారి జీవనోపాధికి చాలా అవసరమని స్పష్టంచేశారు. రాయనపాడు రైల్వే స్టేషన్లో గోల్కొండ, శాతవాహన రైళ్లకు స్టాప్ ఏర్పాటు చేయడం వల్ల,మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కొంత భాగం వంటి ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. విజయవాడ ప్రధాన స్టేషన్లో రద్దీని నివారించడానికి కూడా ఈ రెండు రైళ్లను రాయనపాడులో నిలపాలన్నారు.ఈ సమస్యలపై రైల్వే శాఖ అధికారులు తక్షణమే స్పందించా లని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు.ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసిహం, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఎస్.వరుణ్బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత.. అందరి బాధ్యత.. : డి.ఎస్.పి ధీరజ్ వినీల్

● ది లారీ ఓనర్స్ & ట్రాన్స్పోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గుడివాడ వారీ ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు..





**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** రోడ్డు భద్రత నిబంధనను అతిక్రమించడం, అతివేగంగా వాహనాలు నడపడమే ప్రమాదాలకి కారణమని గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. ది లారీ ఓనర్స్ అండ్ ట్రాన్స్ పోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు -2025 కార్యక్రమంలో గుడివాడ డిఎస్పీ ధీరజ్ వినీల్ మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై ఆటోనగర్ నుండి లారీ స్టాండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. గుడివాడ శివారు బొమ్ములూరు సమీపం లోని లారీ స్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో డిఎస్పి వినీల్ మరియు పోలీస్ అధికారులు మాట్లాడారు.. ప్రతి వాహనదారుడుకి వేగంగా గమ్యస్థానానికి చేరుకోవాలని లక్ష్యాన్ని కంటే, భద్రతే ముఖ్యం కావాలన్నారు. ముఖ్యంగా వాహనదారులు ఎప్పటికప్పుడు తమ వాహనాల కండిషన్ పరీక్షించుకుంటూ ఉండాలని డిఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా మంచి కార్యక్రమాలు నిర్వహించిన అసోసియేషన్ పెద్దలను డిఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. లారీ యజమానులు మరియు డ్రైవర్లే కాకుండా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అవగాహన లేమితో సమస్యలు కను తెచ్చుకోవద్దంటూ డిఎస్పి ధీరజ్ వినీల్ హితవు పలికారు. రోడ్డు భద్రతకె ప్రతి వాహనదారుడు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా డిఎస్పి పేర్కొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాన్ని డీఎస్పీ ధీరజ్ వినీల్ ప్రారంభించి, శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్ని నాగ ప్రసాద్, రవాణ శాఖ అధికారి నిమ్మగడ్డ శ్రీనివాస్, సంగీతరావు, ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాదరావు, ది లారీ ఓనర్స్ అండ్ ట్రాన్స్ పోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి శ్రీనివాస్, కార్యదర్శి గోళ్ళ శివ, కోశాధికారి బొబ్బ శ్రీను, అసోసియేషన్ పెద్దలు అడ్డాల నాని, నిర్మల్, గుత్తా చంటి, బీ.వీ చలం, వ రామకృష్ణ, లతీఫ్, అన్సార్, బి.శ్రీనివాస్, అమీర్, పెద్ద సంఖ్యలో లారీ డ్రైవర్లు మరియు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ అఫీసరు ఆంజనేయులును సత్కరించిన అగ్నిమాపక ఉద్యోగులు..



**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ మరియు ఎస్పీ గంగాధర్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ జె ఆంజనేయులును గుడివాడ -అగ్నిమాపక శాఖ కార్యాలయంలో శాఖ ఉద్యోగులు, సిబ్బంది బుధవారం ఉదయం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్కార కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ.. బుడమేరు వరదల సమయంలో తమలో ధైర్యం నింపి వరదల్లో చిక్కుకున్న 22మంది బస్సు ప్రయాణికులను రక్షించడంలో ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు చేసిన సాహసం ఎనలేనిదని ఉద్యోగులు కొనియాడారు. 2007లో అగ్నిమాపక శాఖలో బాధ్యతలు చేపట్టినప్పటినుండి విధి నిర్వహణలో వెనకడుగు వేయకుండా తన శక్తి మేరకు సేవలు అందించాలని ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు అన్నారు. తాను ఇప్పటివరకు అనేక అవార్డులు పొందానని, వాటికి తన కృషితోపాటు అగ్నిమాపక ఉద్యోగుల సహకారాన్ని ఎన్నటికి మరవనని ఆయన పేర్కొన్నారు. సత్కార కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ ఆర్కే పాల్గొని ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ అగ్నిమాపక శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి పోసుకోనున్న నూతిపాడు ఎత్తిపోతల పథకం



**విస్సన్నపేట,జనవరి 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నూతిపాడు ఎత్తిపోతల పథకం ఊపిరి పోసేందుకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మోటార్లను ఆధునికరించేందుకు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రత్నరాజు (ఎన్టీఆర్ జిల్లా నూతి పాడు ఎత్తిపోతల పథకం) పరిశీలించారు. ఆధునీకరణకు కావలసిన అంచనాలను సేకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు టిడిపి సీనియర్ నాయకులు వి వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్ కే అమర్నాథ్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్‌లు పంపిణి..



**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ నందు గల శ్రీ ఘంట శాల నాగ భూషణం గారి వైశ్య అన్నదాన సత్రం నందు దాత ఆశయం/ అభీష్టం మేరకు పేద వైశ్య విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభివృద్ధి సహాయార్థం ప్రతి సంవత్సరము అందిచబడే స్కాలర్షిప్ ల మంజూరు నిమిత్తం బుధవారము సంస్థ ప్రాంగణం నందు ప్రతి ఒక్కరికి రూ. 2000/- చొప్పున దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటి కమీషనర్ హోదా కలిగిన మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి అయిన దాసరి శ్రీరామ్ వర ప్రసాద్ ఆధ్వర్యములో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు సమక్షమున, మరియు ఘంటశాల నాగభూషణం గారి మునిమనవడు ఘంటసాల అరవింద్ మరియు జనసేన గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బురగడ్డ శ్రీకాంత్, ఆర్యవైశ్యా కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ప్రపంచ ఆర్య వైశా మహాసభ జిల్లా అధ్యక్షులు యక్కలి మణిదీప్ మరియు గుడివాడ డివిజన్ తనిఖీ దారు ఉయ్యూరు సుధాకర్ వారి సమక్షమున సంస్థ కార్యనిర్వహణాధికారి కందుల వేణు గోపాలరావు లచే స్కాలర్షిప్ పంపిణి కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర దేవాలయములు కార్యనిర్వహణ అధికారులు యార్లగడ్డ శ్రీనివాసు, పి.వి.ఎన్.వి ప్రసాద్, కుమారి మౌనిక మరియు శ్రీమతి కెవి లక్ష్మి మరియు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు విద్యార్థినీ విద్యార్థులు వారి కుటుంబసభ్యులు మరియు దేవదాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శతాధిక వృద్ధుడు రెడ్డి చిన లక్ష్మయ్య మరణం తీరని లోటు : చింతల వెంకట శివ అప్పారావు



**హనుమాన్ జంక్షన్, జనవరి 29 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు రెడ్డి చిన లక్ష్మయ్య (రెడ్డి పిచ్చయ్య) బుధవారం స్వగ్రామం కానుమోలు గ్రామంలో పరమపదించారు .101 సంవత్సరాలు నిండిన కానుమోలు గ్రామానికి సీనియర్ సిటిజన్ వీరు ఒక్కరే. శతధిక ధన్యులు రెడ్డి పిచ్చెయ్య కి గ్రామస్తులు బంధువులు నివాళులర్పించారు. రెడ్డి పిచ్చయ్య కు నలుగురు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు. వీరి బంధువు రాజకీయవేత్త సంఘ సేవకులు చింతల వెంకట శివ అప్పారావు తెలియజేశారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిరుపేద గర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహార సహాయర్ధము నగదు పంపిణి..



**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ నందు గల శ్రీ అహింసా సేవ సాంప్రదాయ హాస్పిటల్ నందు దాత ఆశయం/ అభీష్టం మేరకు పేద గర్భిణి స్త్రీ ల యొక్క పౌష్టిక ఆహార లోపము నివారణ సహాయార్థం ప్రతి సంవత్సరము అందిచు విధముగా బుధవారము సంస్థ ప్రాంగణం నందు గుడివాడ పట్టణ పరిసర ప్రాంత గర్భిణిస్త్రీ ఒక్కొక్కరికి రూ. 1000/- చొప్పున దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటి కమీషనర్ హోదా కలిగిన మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి అయిన దాసరి శ్రీరామ్ వర ప్రసాద్ ఆద్వార్యములో, ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు సమక్షమున, మరియు గుడివాడ పట్టణ మాజీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, మరియు జనసేన గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆర్యవైశ్యా కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు యక్కలి మణిదీప్ గార్ల సమక్షమున సంస్థ కార్యనిర్వహణాధికారి మరియు గుడివాడ డివిజన్ తనిఖీ దారు ఉయ్యూరు సుధాకర్ లచే పౌష్టిక ఆహార లోపము నివారణ సహాయార్థం నగదు పంపిణి కార్యక్రమము అత్యంత వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమంలో ఇతర దేవాలయముల కార్యనిర్వహణ అధికారులు కందుల వేణు గోపాల రావు, యార్లగడ్డ శ్రీనివాసు, పి.వి.ఎన్.వి ప్రసాద్, కుమారి మౌనిక మరియు శ్రీమతి కెవి లక్ష్మి మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి, ఫట్టణ ప్రముకులు ఆశ వర్కర్స్ గర్భిణి స్త్రీలు వారి కుటుంబ సభ్యులు మరియు దేవదాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుండీ దొంగల అరెస్టు -రిమాండ్




**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** ది 28/1/25 వ తేదీన గుడివాడ తాలూకు ఎస్ఐ గారు ఎన్.చంటి బాబు గార్కి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో గుడివాడ రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడిలో జరిగిన హుండీ దొంగతనం ముద్దాయిలను గంగాధరపురం గ్రామంలో బొడ్డు వెంకట్రావ్ ఇంటి వద్ద అతనిని మరియు కత్తుల కోటేశ్వరరావు అను వ్యక్తిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి హుండీ దొంగతనం కేసులో 5200 రూపాయలు మరియు ఒక స్పేయర్ను స్వాధీనపరచుకొని. వారిని గుడివాడ ఏజెఎఫ్సి మేజిస్ట్రేట్ గారి ముందు హాజరు పర్చగా గౌరవ మెజిస్ట్రేట్ గారు ఇద్దరు ముద్దాయిలకి 14 రోజుల రిమాండ్ విధించింది, ముద్దాయిలను మచిలీపట్నం జైలుకు పంపమని ఉత్తర్వులు మేరకు మచిలీపట్నం సబ్ జైల్ లో వశపర్చడమైంది.

# దాతల ఆశయాలకు అనుగుణంగా ధార్మిక సంస్థలు

● సేవలు అందించాలి : కూటమి నాయకులు ● దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు.. గర్భిణీ స్త్రీలకు పోషకాహార నిమిత్తం నగదు పంపిణీ చేసిన కూటమి నాయకులు..





**గుడివాడ,జనవరి 29 (వార్తాప్రభ) :** మంచి లక్ష్యంతో దాతలు ఏర్పాటుచేసిన ధార్మిక సంస్థలు వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించాలని గుడివాడ కూటమి నేతలు పేర్కొన్నారు. గుడివాడ పట్టణం మార్కెట్ సెంటర్ వద్ద గల దేవాదాయ ధర్మాదాయ సంస్థకు చెందిన శ్రీ ఘంటసాల నాగభూషణం వైశ్య అన్నదాన సత్రం ఆధ్వర్యంలో.. పేద వైశ్య విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్షిప్ ల పంపిణీ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రసవించనున్న గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార నిమిత్తం నగదు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, దేవాదాయ శాఖ అధికారులు 55 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 2వేల చొప్పున స్కాలర్షిప్ లను, ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవించనున్న 200 మంది గర్భిణీలకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున పోషకాహార నిమిత్తం నగదును అందజేశారు. మంచి ఆశయంతో నాడు ఎందరో మహానుభావులు భవిష్యత్తు తరాలకు మేలు చేసేలా ధార్మిక సంస్థలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఈ సందర్భంగా జరిగిన సభలో కూటమి నాయకులు కొనియాడారు. ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు అందించేలా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న కృషిలో తామంతా భాగస్వామ్యం అవుతామని పట్టణ వైశ్య సంఘాల పెద్దలు పేర్కొన్నారు. దాతల లక్ష్యాలకు అనుగుణంగానే దార్మిక సంస్థల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామని దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి ఉయ్యూరు సుధాకర్, దేవాదాయ శాఖ అధికారులు కందుల గోపాలరావు, యార్లగడ్డ వాసు,గంగు శిరీష, శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, పట్టణ వైశ్య సంఘాల పెద్దలు జవ్వాజి గంగరాజు, కొత్త వీరయ్య, కూరేళ్ళ శ్యామ్, దోస పాటీ హరిప్రసాద్, పలువురు దేవాదాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రకటన

ఇందు మూలముగా సమస్థ జనులకు తెలియజేయునది ఏమనగా... సమ్మెట ఆంజనేయులు గారికి రిజిస్టర్డ్ దఖలు దస్తావేజు నెం.No.160/2008, తేది 28.01.2008 ద్వారా కృష్ణా జిల్లా, పెడన మండలం పెడన మునిసిపల్ ఏరియా ఆర్.ఎస్. నెం. 618/5, ఇంటి నెం. 3/169 రు లో 327 చదరపు గజముల స్థలం లోని ఆర్.సి.సి బిల్డింగ్ వారికి సంక్రమించినది. అయితే వారు వీణం సుజాత గారికి సదరు ఆస్తిని అమ్మదలచినారు. కావున వీణం సుజాత ఆ ఆస్తి ని కొనుటకు సిద్దపడి అట్టి ఆస్తిని Repco Home Finance Ltd, Machilipatnam వారి సంస్థలో కుదవ పెట్టి (Purchase loan) హౌస్ లోన్ అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకునియున్నారు. కావున అట్టి ఆస్తి అమ్మకం పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖితపూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్తికి ఏఅభ్యంతరములు లేవని ఆ ఆస్థిని వీణం సుజాత గార్కి సక్రమమైన పద్ధతి లో తనకు సంక్రమించినది అని నమ్మి Repco Home Finance Ltd, Machilipatnam వారు వారి యొక్క నియమ నిబందనులు ప్రకారం వీణం సుజాత గారి ఆస్థిని మరియు దస్తావేజు ను కుదువ పెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

**హద్దులు:**

తూర్పు : ముతినేని నాగమల్లి వగైరాల స్థలం
దక్షిణం : వన్నెంరెడ్డి వెంకటేశ్వరరావు స్థలం
పడమర : వన్నెంరెడ్డి అమ్మాజీ స్థలం
ఉత్తరం : ఎనుకొండ బేబీ సరోజినీ స్థలం

ఈ హద్దుల మధ్య 327 చదరపు గజముల లోని ఆర్.సి.సి బిల్డింగ్ మునిసిపల్ అసెసేమేంట్ నెం.1072000740 తో.

Repco Home Finance Ltd, Machilipatnam వారి అనుమతితో

**పోతుల మురళీ కృష్ణ, అడ్వకేట్**
**డోర్ నెం.19/465, సర్కార్ తోట, మచిలీపట్నం.**
**సెల్ నెం : 9392912347**

**IN THE COURT OF THE 1St ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA at Machilipatnam**
I.P. No : 16/2020
Between :
**Odiboyina Ramprasad** ---Petitioner
And
**Poola Rambabu & 14 Others** ---Respondents
To:
12th Respondent :
Muchu Naga Raju
S/o. Lakshmaiah
R/o. Rajanagar
Mudinepalli
Krishna District.

పై నెంబరు I.P.లో కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం 12వ రెస్పాండెంటు గార్కి పై నెంబరు I.P. నోటీసు అమలు నిమిత్తం ది. 10-02-2025వ తేదీకి వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి యెదుట ఉదయం గం॥10.30 ని॥లకు మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల తదుపరి గ్రంధములు జరిపించ బడును. అని యిందు మూలముగా తెలియజేయటమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది : 10-02-2025**
**ఇట్లు**
**పేర్ని సురేష్‌బాబు**
**పిటీషనరు తరపున న్యాయవాధి**
**మచిలీపట్నం**
**సెల్ నెం. 9346422969**
**మచిలీపట్నం**
**29-01-2025**


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188